- ప్రమాదాలకు కొలువుగా మారనున్న కేరళ, ఉత్తరాఖండ్ తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ అస్సాం అరుణాచల్ ప్రదేశ్.
- నది తీరం సముద్ర తీరం నివసిస్తున్న వారు జాగ్రత్తలు పాటించాలి నీటి మార్పులు ఏర్పడతాయి. చెరువులలో మార్పులు కలుగుతాయి.
- సైబర్ క్రైమ్స్ పెరుగుతాయి. భద్రత వ్యవస్థ తకమికలు పడతాయి.
- సోషల్ మీడియాలో అందరి బాగోతాలు బహిర్గతమవుతాయి.
- ఇస్రో ప్రయోగాలు కొన్ని ఆశలు కోట్ల కాంతులు విరాజిల్లుతాయి.
- టెర్రరిస్ట్ అటాక్స్ పెరుగుతాయి.
- ప్రకృతి బీభత్సాలతో సతమతం కెనడా మెక్సికో ఉత్తరాఖండ్ అరుణాచల్ ప్రదేశ్ ఆస్ట్రేలియా.
- అన్ని సమస్యలు ఒక్కసారే వస్తాయి US. ఆంటీ ఇండియా గొడవలు పెరుగుతాయి.
- సోషల్ మీడియా అసత్య ప్రచారాలు పెరుగుతాయి. వీటి ద్వారా ధన నష్టం, ఆరోగ్యం క్షీణిస్తుంది.
- ప్రింట్ మీడియాకు కష్టకాలం. ఆన్లైన్ చదువులు మోసాలు బయటపడతాయి.
- ప్రజా వ్యతిరేక పోరాటాలు 144 సెక్షన్లు కొన్ని ప్రాంతాలలో అమలు.
- మహిళలు ఉన్నత స్థానాలకు ఎంపిక అవుతారు పదవుల్లో రాజకీయాల్లో క్రీడారంగంలో మంచి గుర్తింపుని ఖ్యాతిని సంపాదించుకుంటారు.
- మాయూలిస్టుల ద్వారా ప్రమాదాలు సంభవిస్తాయి దుస్సంఘటన ఏర్పడతాయి.
- విదేశీ పైత్యంతో పిల్లలను తరమద్దు.
- ఛత్తీస్‌ఘడ్ జార్ఖండ్ బెంగాల్ బీహార్ బంగ్లాదేశ్ రాజస్థాన్ ఉత్తరాఖండ్ ప్రకృతి ప్రతికూలమైన కాలం వాతావరణంలో మార్పులు ఏర్పడతాయి.
- జనాభా తగ్గిపోతుంది.
- నార్త్ ఈస్ట్ రీజియన్స్‌లో వరదలు తుఫాన్లు కొండ చర్యలు విరిగిపడడంతో ఆస్తుల నష్టం.
- కల్తీల బారిన పడనున్న పెద్దలు పిల్లలు. పశు సంరక్షణ అత్యవసరం.

# శనైశ్చరుడు-ఏలిననాటి శని

శని చెడు మాత్రమే చేస్తాడని మంచి చేయడని కొంతమందిలో ఓ దురభిప్రాయం ఉంది. ఈ అభిప్రాయం సరైంది కాదు. వాస్తవానికి శని ఇచ్చే రాజయోగం మరే ఇతర గ్రహము ఇవ్వలేదు. మరో విశేషం ఏమిటంటే శని ఇచ్చిన రాజయోగాన్ని ఇతర గ్రహాలు కూడా వాళ్ళ వాళ్ళ దశలలో తీసివేయలేవు. సామాన్యుడిగా పుట్టి, సామాన్యుడిగా పెరిగి ఆకస్మికంగా కోటీశ్వరుడు కావడానికి శని కారకుడు. తినడానికి తిండి లేని పరిస్థితుల్లో ఉండి, జీవితాన్ని అతి కష్టం మీద లాక్కొస్తున్న సామాన్యుడు వంద అన్నదాన సత్రాలు కట్టించగలిగిన స్థితికి చేరుకోవటం శని గ్రహ అనుకూల ప్రభావమే. శని ఆయుష్కారకుడు, జాతకంలో ఎన్ని మంచి యోగాలు ఉన్నా ఆయుర్దాయం లేకపోతే ఆ యోగాలు అన్ని వృధా అవుతాయి. ఆయుష్కారకుడైన శని జీవికి దీర్ఘాయుష్షును ఇస్తాడు. స్త్రీ, పురుష భేదం లేకుండా అందరికీ సంపూర్ణ ఆయుర్దాయాన్ని శని ఇవ్వగలడు. పంచాయితీ ఎన్నికల్లో గెలవలేని వాళ్లని ప్రధానమంత్రిని చేయగల సమర్థుడు శనైశ్చరుడు. శని దయాసాగరుడు. అష్టకష్టాల్లో ఉన్నవారికి ఏదో ఒక మార్గం చూపించి బయట పడేయగలడు. ఛిద్రమైన జీవితాన్ని చిగురింప చేయగలడు. మోడు బారిన జీవితాన్ని వికసింప చేయగలడు. శని నైతిక ధర్మానికి కారకుడు. రాచరికానికి వ్యతిరేకి. ప్రజాస్వామ్య కారకుడు. ఈ ప్రపంచంలో ప్రజలను పీడించుకుతిన్న నియంతలను మట్టికరిపించినవాడు శనైశ్చరుడే. ప్రపంచ రాజ్యాలలో ప్రజాస్వామ్యం విస్తరించడానికి ప్రధాన కారణం శని గ్రహమే. ధర్మాన్ని, న్యాయాన్ని ఎవరైతే సక్రమంగా గౌరవించి నడుచుకుంటారో వాళ్లకి శని గ్రహ అనుగ్రహం ఎప్పుడూ ఉంటుంది.



ఎమ్.ఎల్.ఎ.లుగా, ఎమ్.పిలుగా ఎంపికై ప్రజల సొమ్మును దోచుకున్నవారికి శని తగిన శిక్ష విధిస్తాడు. దీనికి సమయం పట్టవచ్చు. ఒక్క రోజులోనో, ఒక్క నెలలోనో పూర్తి కాకపోవచ్చు. కానీ, ఏదో ఒకనాడు శనిగ్రహ ప్రతికూల ప్రభావంవల్ల ప్రజాద్రోహులు శిక్షింపబడతారు. నశిస్తారు. మానవుడు చేసిన ప్రకృతి విరుద్ధమైన పనులకు అంటే చెట్లు నరకడం, అడవులు కొట్టేయడం, పర్యావరణానికి హాని చేయటం వంటి పనులకు ప్రకృతి రూపంలో తన ప్రతాపాన్ని చూపిస్తాడు శనేశ్వరుడు. మానవ తప్పిదాల కారణంగానే ఈ రకమైన ప్రకృతి బీభత్సాలు, తీవ్రమైన తుపానులు, సునామీలు, భూకంపాలు అంతే కాకుండా సమాజంలో జరుగుతున్న సాంప్రదాయ విరుద్ధమైన పనులు, అనాచారాలు, వేద సంబంధమైన విషయాల్లో నియమాల ఉల్లంఘన మొదలైనవి శనిగ్రహ ఆగ్రహానికి దారి తీస్తాయి. వివాహం కాదు అనుకున్నవాళ్లకి వివాహం జరగటం, వాళ్లు అత్యున్నత స్థితిలో ఉండటం, ఇనుము, నూనె, ధాన్యాలు, షేర్ మార్కెట్, రియల్ ఎస్టేట్ మొదలగు అన్ని రకాల వ్యాపారాల్లోనూ కోటానుకోట్లు సంపాదించడానికి, సమాజంలో ఉన్నతమైన స్థానాన్ని అలంకరించడానికి, భార్యాభర్తలు సుఖించడానికి, పిల్లలు, మనవళ్లు క్షేమంగా ఉండడానికి, వాళ్ల అభివృద్ధికి శనైశ్చరుడే కారకుడు. దీర్ఘకాలం జీవించి అన్ని రకాల సౌఖ్యాలు అనుభవించడానికి, నిస్సందేహంగా శనైశ్చరుడే కారకుడు. ఓ సామాన్యుడు ప్రజానాయకుడిగా ఎదిగి నిస్వార్థంగా ప్రజలకు మేలు చేసి ప్రజల అవసరాలను గుర్తించి, పేదవాళ్ల కన్నీళ్లు తుడిచి, నిస్వార్థమైనటువంటి సేవ చేసి ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోవటం శని గ్రహ అనుకూల ప్రభావమే. నైతిక ధర్మానికి, న్యాయానికి, నిరాడంబర జీవితానికి, నీతి నిజాయితీలకు శని వెన్నుముక లాంటివాడు. గొప్ప కళాకారుడిగా రాణించడానికి యావత్తు దేశం, యావత్తు ప్రపంచం కళాకారుడిగా గుర్తించి నీరాజనాలు ఇవ్వటం శనిగ్రహ శుభయోగమే. కొన్ని సందర్భాలలో ఏ మాత్రం ప్రతిభా పాటవాలు లేనివారు కూడా ఒక వెలుగు వెలగడానికి శనైశ్చరుని అనుగ్రహమే కారణం. శని అనుగ్రహం ఎవరి మీద అయితే ఉంటుందో అక్కడ విశేషమైన ప్రజాకర్షణ ఉంటుంది. అలాంటి, ప్రజారక్షణ ఉన్న జాతకుడు లేదా జాతకురాలు ఏ రంగంలో అయినా విశేషంగా రాణించగలుగుతారు. పంచ మహా పాతకాలకి పాల్పడ్డవారు, పితృదేవతల్ని విస్మరించినవారు ఏలిననాటి శని కాలంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ఏలిననాటి శని $7_{1/2}$ సంవత్సరాల పాటు ఉంటుంది. చంద్రరాశి వశాత్తు శని వ్యయంలోనూ, జన్మరాశిలోనూ, ద్వితీయ రాశిలోనూ సంచరించు కాలం. ఈ ఏలిననాటి శని కాలంలో శనికి ప్రతి శనివారం తైలాభిషేకం చేయించుట, గోసేవ చేయుట, శ్రీ వేంకటేశ్వరస్వామివారిని ఆరాధించుట, శివాలయంలో రుద్రాభిషేకాలు చేయుట చెప్పదగినటువంటి సూచన, శనికి ఉపాసన దేవుడు కాలభైరవుడు.

ఈ కాలభైరవ స్వామిని ప్రతిరోజు పూజించుట,

కాలభైరవాష్టకం పఠించుట చాలా మంచిది. ఏలిననాటి శని కాలంలో కేవలం చెడు మాత్రమే జరుగుతుందని భావించుట పొరపాటు. ఏలిననాటి శని కాలంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి అయినవాళ్లు ఉన్నారు. ప్రతిష్ఠాత్మకమైన ఎన్నికల్లో విజయం సాధించినవారు ఉన్నారు. క్రీడలలో, సాంస్కృతిక, సాహిత్య కళారంగాల్లో రాణించినవారు ప్రతిష్ఠాత్మకమైన కేంద్ర ప్రభుత్వ అవార్డులకి ఎంపికైనవారు ఎంతోమంది ఉన్నారు. వ్యాపారం, విద్యా విషయాల్లో అత్యున్నత స్థితి సాధించినవారు ఉన్నారు. దేశ విదేశాల్లో సన్మాన సత్కారాలు పొందినవారు ఉన్నారు. మనోహరమైన జీవితం గడిపినవారు. ఉన్నారు. సంతాన ప్రాప్తి, వివాహ ప్రాప్తి కలిగినవారూ ఉన్నారు. జీవితంలో ప్రతికోణంలోనూ విజయాలు సాధించినవారు ఉన్నారు.

కనుక ఏలిననాటి శని కాలంలో భయపడాల్సి న అవసరం లేదు. శనైశ్చరుని దేవుడిగా ఆరాధించి పూజించటంవల్ల తైలాభిషేకాలు చేయటంవల్ల బీదలు, వృద్ధులకు చేతనైనంత సహాయం చేయటం మొదలైన పనులు శని గ్రహ అనుగ్రహానికి కారణం అవుతాయి. అఘోరపాశుపత హోమం చేయుట అత్యుత్తమం, కాలభైరవ రూపు మెడలో ధరించుట చెప్పదగినటువంటి సూచన,

**నీలాంజన సమాభాసం రవిపుత్రం**
**యమాగ్రజమ్! ఛాయా మార్తాండ**
**సంభూతమ్! తం నమామి శనైశ్చరమ్ !**

ఈ శ్లోకాన్ని ప్రతి రోజు పఠించుట చాలా మంచిది.

శని అనుగ్రహం కొరకు, ప్రీతి కొరకు ప్రతి శనివారము నల్లవత్తులతో దీపారాధన చేయండి.

## ఏలిననాటి శని ప్రభావం

ఈ ఏలిననాటి శని 7 $^{1}/_{2}$ సంవత్స రాల కాలం ఉంటుంది. చంద్ర లగ్నాత్ శని వ్యయంలో జన్మరాశిలో చంద్ర లగ్నాత్ చంద్ర లగ్నవశాత్ ద్వితీయ రాశిలో సంచరించు కాలం. దీనినే “ఏలిననాటి శని” అంటారు.

ఈ ఏలిననాటి శని నడుస్తున్నప్పుడు, ఆర్థిక నష్టం, ఆరోగ్య హాని, వృత్తి ఉద్యోగాల్లో ఒడిదుడుకులు, బంధన యోగం (జైలుశిక్ష) సంస్థలు దివాలా తీయుట, కుటుంబ కలహాలు, విడాకులు, సంసారం విచ్ఛిన్నం అగుట, విద్యా రంగంలో చికాకులు గర్భశోకం, ఆస్తినష్టం, కోర్టులలో ప్రతికూల తీర్పులు, అయినవాళ్ల వల్ల మోసపోవుట, స్నేహితులు దూరం అవుట. దుఃఖము, వైరాగ్యం, నైరాస్యము కలుగుట, అందరూ ఉండి కూడా ఏకాంత జీవితం మొదలైన ఫలితాలు కలుగుతాయి.

ఈ సమయంలో శనికి జపం చేయించుట, నల్ల నువ్వులు దానంగా ఇవ్వటం, జమ్మి సమిధలతో శనికి హోమం చేయుట, ప్రతి శనివారం శనికి తైలాభిషేకం చేయుట, వృద్ధులకు సహాయం చేయుట, నల్ల చీమలకు తేనె ఆహారంగా సమర్పించుట, గోసేవ చేయుట, గోవులకు ఉలవలు ఆహారంగా వేయుట, గోమూత్రం సేవించుట, కుక్కలకు చపాతీల ఆహారంగా వేయుట, కాలభైరవాష్టకం పఠించుట, కాలభైరవ పూజ, దశరథకృత శని స్తోత్రం పఠించుట, శివాలయంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయుట మొదలైనవి చేయాలి. ఇందువల్ల ఏలిననాటి శని ప్రభావం తగ్గి మంచి ఫలితాలు కలుగుతాయి.

“ఏలిననాటి శని” అంటే చెడు మాత్రమే ఇస్తాడు అన్న మాట అబద్ధం. ఏలిననాటి శని కాలంలోనే చిన్న హీరోలు పెద్ద హీరోలు అయినవాళ్ళు ఉన్నారు. మంత్రులు ముఖ్యమంత్రులు అయినవారు ఉన్నారు. దేశానికి ప్రధానమంత్రి అయినవారు ఉన్నారు. వ్యాపారంలో కోటానుకోట్లు సంపాదించినవాళ్ళు ఉన్నారు. జీవితాశయం సాధించిన వాళ్ళు ఉన్నారు. ఇందులో అత్యంత ప్రధానమైన విషయం ఏమిటంటే శని ఉన్నటువంటి స్థానాన్ని అనుసరించి ఫలితాలు బేరీజు వేసుకొని జాతకం చెప్పాలి.

## దేవాలయాల్లో రావిచెట్టు - వేపచెట్టు ఎందుకు ఉంటాయి

వృక్షో రక్షతి రక్షితః రావిచెట్టుకి అశ్వత్థ వృక్షమనీ, బోధివృక్షమనీ పేర్లున్నాయి. దాదాపుగా దేవాలయాల్లో రావి చెట్టు లేదా వేపచెట్టు ఉంటాయి. ఎక్కువచోట్ల రావి, వేప కలిసి వుంటాయి. రావి చెట్టును పురుషునిగానూ, వేపచెట్టుని స్త్రీగానూ భావించి పూజించటం ఎక్కువ. రావిని విష్ణు స్వరూపంగానూ, వేపను లక్ష్మీ స్వరూపంగానూ భావించి ప్రదక్షిణలు చేస్తుంటారు. ఈ జంట వృక్షాలను పూజిస్తే దాంపత్య దోష నివారణ కలిగి సంసారం అన్యోన్యంగా ఉంటుందని హిందువుల నమ్మకం. రావివృక్షం గురించి 'పద్మపురాణం'లో వివరించబడింది.

## 2024-2025 సం॥రంలో ఫలించిన జోస్యాలు కొన్ని

**2024-25 శుభతిథి పంచాంగంలో ప్రచురితం**

- ఏ ఊరైనా ఎవరైనా ఏ దేశమైనా స్త్రీలకు మాత్రం భద్రత లేదు, ఇది యథార్థం.
- నక్సల్స్ విపరీత చర్యలు ప్రాణనష్టానికి దారితీస్తాయి.
- నేరాలలో కీలకపాత్ర పోషించనున్న స్త్రీలు. డి.ఆర్.డి.ఓ ఇస్రోకి మంచి కాలం.
- ప్రతికూలమైన వాతావరణం కరుణించని వరుణుడు.
- ఆర్థికంగా ఎంతబలంగా ఉన్నదేశం అయినా ప్రకృతి కన్నెరంముందు బీదవారే సహాయకచర్యలు కూడా తీసుకోలేని నిస్సహాయస్థితిలో అగ్రరాజ్యాలు
- పిల్లలు తినే ఐస్‌క్రీమ్‌లో మాదకద్రవ్యాలు దొరుకుతాయి. కొత్త వైరస్లు వ్యాప్తి చెందుతాయి.
- భారతదేశంలో రవాణాశాఖ, ట్రాన్స్‌ఫర్‌మేషన్స్ బలపడుతుంది.
- సమస్యలతో సతమతం కానున్న కెనడా. అగ్రరాజ్యం (యు.ఎస్) పిచ్చితగ్గుతుంది.
- భారత్‌లో కూడా గన్ కల్చర్ ఎక్కువవుతుంది.
- దేశంలో ప్రధాన నగరాలలో పడవ ప్రయాణం చేయవచ్చు.
- మూసీనది రూపురేఖలు మారుతాయి.
- భారత్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ బలోపేతం – యుద్ధానికి సిద్ధం
- మెక్సికో దేశ గ్రహస్థితులుబాలేవు. జర్మనీ ఆర్థికవ్యవస్థ అతలాకుతలం.
- ముంచుకురానున్న జలప్రళయాలు. జలగండాలు పెరుగుతాయి.
- భారతదేశానికి అగ్రతాంబూలం జో–బైడెన్ గ్రహగతులు బాగాలేవు. (JEO BIDEN)
- బ్యాంకింగ్ రంగంలో మార్పులు సంభవిస్తాయి
- భారతీ క్రీడాకారులు ఒలంపిక్స్‌లో రాణిస్తారు. విలువైన పథకాలు గెలుచుకుంటారు.
- పడవ ప్రయాణాల్లో అపశృతులు. చట్టాలు న్యాయస్థానాలు, క్రూరులకు భయాన్ని కలిగించవు.
- క్రీడలలో స్త్రీల ఆధిపత్యం– గొప్పవిజయాలు. కొత్తప్రాంతాలకు విస్తరించనున్న భూకంపాలు
- నార్త్ ఈస్ట్ జోన్ వరదలు – తుఫానులు. జలబీభత్సంతో ఆస్తులకు నష్టం, ప్రాణనష్టం (భారత్)
- శ్రీలంక ఆర్థికంగా సొంతం దివాళా తీస్తుంది.
- తెలుగు రాష్ట్రాలలో రాజకీయాలు ముమ్మాటికి ఖ్యాతిని గడిస్తాయి.
- బంగ్లాదేశ్ అప్రశాంతమైన వాతావరణం (అల్లకల్లోలం)
- చిన్న సినిమాలు భారీఘనతను అందుకుంటాయి. ప్రపంచప్రఖ్యాతి
- పాకిస్థాన్ ఆర్థికంగా సొంతం దివాలాతీస్తుంది.
- అమెరికాలోఅతివృష్టి, అనావృష్టి, ప్రకృతిబీభత్సాలు అధికంగా ఉంటాయి.
- మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ రాజకీయాల్లో కీలకమార్పులకి తోడ్పడుతాయి.
- హర్యానా, పంజాబ్, జమ్మూకాశ్మీర్, గుజరాత్ అప్రమత్తంగా ఉండాలి.
- యుద్ధ వాతావరణం టెర్రరిస్టుల వలన భయాందోళన.
- మన ప్రధాని ఎలక్షన్స్ దేశవిదేశాల నుండి ప్రచారం వస్తుంది, ఒత్తిడి వస్తుంది.
- కొన్ని ప్రాంతాలు ఆర్మీభద్రతతో ఉంటాయి. విదేశీ బ్యాంకులకు గడ్డుకాలం.
- మర్డర్లు, రేపులు, సినిమా ఇన్సరేషన్, ఇన్ఫర్మేషన్ అంతా గూగుల్లోనే.
- హత్యలు, ఆత్మహత్యలు పెరుగుతాయి. అనారోగ్యాల బారిన పిల్లలు ఎక్కువగా పడతారు.
- బంగారం, వెండి రేటు పెరుగుతుంది, జీతం మాత్రం పెరగదు.
- సూర్యుడిలో వచ్చే మార్పులు కనుగొంటారు – ఇస్రో విజయపతాకం
- పురాణ కట్టడాలే కాదు నూతన కట్టడాలు కూలిపోతాయి. కొన్ని గొప్పకట్టడాలు కూలిపోతాయి.
- ఫాస్టుఫ్డ్సెంటర్లు నరకానికి దగ్గరదారి ప్రతి దాంట్లో కల్తి పెరిగిపోతుంది.
- టమాటాలు డ్రగ్స్ ఎక్కడైనా కొనుక్కోవచ్చు.
- పెళ్లిచేసుకునే కన్నా ఒంటరిగా ఉండటమే మేలు.
- ప్రపంచ వ్యాప్తంగా తగ్గిపోనున్న నూతన జనాభా.
- కృష్ణా గోదావరి నదులకు వరదలు పలుగ్రామాలు జలదిగ్బంధం.

# గృహ సంబంధమైన శుభాశుభములు

**బంగారు, వెండి పాత్రల్లో తినడానికి:** అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, ఉత్తరాషాఢ, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, శతభిషం, రేవతి నక్షత్రాలు; బుధ, గురు, శుక్ర వారాల్లో అమృతయోగ ఘడియలలో సువర్ణ, రజిత పాత్రల్లో భోజనం చేయడం మంచిది.

**కొత్త వాహనాలకు:** రోహిణి, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, జ్యేష్ఠ, శ్రవణం, రేవతి, నక్షత్రాలు; సోమ, బుధ, గురు, శుక్రవారాలు; వృషభం, మిథునం, కర్కాటకం, కన్య, తుల, ధనస్సు, మీన లగ్నాల్లో ఉపయోగించాలి. అష్టమ శుద్ధిగల లగ్నం అయివుండాలి. పగటి భాగంలో ముహూర్తం నిర్ణయించాలి. రాత్రియందు కూడదు.

**గ్యాస్ స్టౌ, ఫ్రిజ్, మిక్సీ, గ్రైండర్ వాడుటకు:** మంగళ, బుధ, గురు, శుక్రవారాలు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు; వర్జ్యం, దుర్ముహూర్తం లేకుండా కుజహోరలో వాడితే చాలా వరకు రిపేర్లు రావు.

**ఇండ్ల స్థలాలు కొనటానికి/అమ్మటానికి:** 1, 2, 3, 5, 7, 10, 11 తిథులు; మృగ, ఆశ్లేష, మఖ, పూర్వాత్రయం, విశాఖ, అనూరాధ, మూల, రేవతీ తారలు మంచివి. గురు, శుక్రవారాలు కొనటానికి; బుధ, గురువారాలు అమ్మటానికి మంచివి.

## వ్యవసాయ సంబంధమైన శుభాశుభాలు

ఏరువాకకు, దుక్కి దున్నుటకు: అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, శ్రవణం; ధనిష్ట, శతభిషం, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలు. ఆది, మంగళ, గురువారాలు; వృషభ, మిథున, కన్య, ధనస్సు, వృశ్చిక, మీన లగ్నాల్లో వ్యవసాయం, హలకర్మకు మంచిది. మేష లగ్నంలో పశునాశనం, కర్కాటకంలో వర్షం వల్ల నాశనం, సింహంలో విష జంతు భయం; తుల యందు ప్రాణహాని; మకరంలో సస్య నాశనం; కుంభంలో చోర భీతి కలుగుతుంది.

**విత్తనాలు చల్లటానికి:** అశ్విని, హస్త, పుష్యమి, చిత్త, రేవతి, మృగశిర, అనూరాధ, రోహిణి, ఉత్తరాత్రయం, స్వాతి, మూల, మఖ, శ్రవణం, ధనిష్ట, శతభిషం.. ఈ 17 నక్షత్రాలలో విత్తనాలు జల్లితే ఫలిస్తాయి. ఇంకా వన్నెగల విత్తనాలు ఆ రంగుగల గ్రహ వారాల్లో అన్ని విధాలైన విత్తనాలు జల్లితే శుభం చేకూరుతుంది. బుధ, గురు, శుక్రవారాల్లో శుభం. పైన చెప్పిన ఏరువాక లగ్నాల్లో మంచిది. పంట బాగా పండుతుంది.

**వరి ఆకు ఊడ్పుటకు:** అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, మఖ, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, మూల, ధనిష్ట, రేవతి నక్షత్రాలు, సోమ, బుధ, గురు, శుక్రవారాలు; రిక్తతిథులు; చవితి, నవమి, చతుర్దశి తిథులు మొలకపైరు ఊడ్పుటకు మంచిది.

**కొత్త ధాన్యం పొలం నుండి తేవడానికి:** చిత్త, రేవతి, మృగశిర, అనూరాధ, పుష్యమి, హస్త ఈ ఆరు నక్షత్రాలు; సోమ, గురు, శుక్ర వారాలు మంచిది.

**ధాన్యం దంచటానికి:** మఖ, పుబ్బ, అనూరాధ, జ్యేష్ఠ, మూల, రేవతి, నక్షత్రాలతో కూడిన సింహలగ్నం మంచిది.

**కొత్త ధాన్యం భుజించటానికి:** అశ్విని, రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, మఖ, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, అనూరాధ, మూల, శ్రవణం, ధనిష్ట, శతభిషం, రేవతి నక్షత్రాలు; విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు; మేషం, వృశ్చికం, మీనం లగ్నాల్లో అష్టమ చంద్రుడు లేకుండా శని, గురువారాల్లో మంచిది.

## పశు, మత్స్య పరిశ్రమ సంబంధమైన శుభా శుభాలు

**పశువులను కొత్తగా తేవడానికి:** భరణి, కృత్తిక, ఆరుద్ర, అనూరాధ, మూల, మఖ, స్వాతి, పునర్వసు, చిత్త, మృగశిర.. ఈ పది నక్షత్రాలు; మంగళ, శని, ఆదివారాలు మంచిది.

**పశువులను కట్టటానికి, పశువుల శాల వేయటానికి:** మృగశిర, పూర్వాభాద్ర, మూల, అశ్విని, పుష్యమి, హస్త ఈ ఆరు నక్షత్రాలలో పశువులను నూతనంగా కట్టిన పశువృద్ధి ఉంటుంది. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారాలలో పశువులశాల వేయటం మంచిది.

**రొయ్య విత్తనం(సీడ్) చేప పిల్లలు చెరువులలో వేయటానికి:** అశ్విని, భరణి, రోహిణి, మృగశిర, పునర్వసు, ఆశ్లేష, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, విశాఖ, శ్రవణం, రేవతి నక్షత్రాలు; 2, 3, 5, 7, 9, 10, 11, 12, 15 తిథులు మంచివి.

**పొలంలో చేపల చెరువులు తవ్వించడానికి:** రోహిణి, పుష్యమి, మఖ, హస్త, అనూరాధ, పూర్వాషాఢ, శతభిషం, ఉత్తరాత్రయం, రేవతి నక్షత్రాలు; శుభ తిథులు; బుధ, గురు, శుక్ర వారాలు, శుభ మాసాలు మంచివి.


ఉగాది శుభాకాంక్షలు
29 వార్త
కావలి మరియు పరిసర ప్రాంత ఆక్వారైతు సోదరులకు,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది ఉగాది
శుభాకాంక్షలు
ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో
ప్రశాంతంగా జీవనం సాగించాలని మనసారా కోరుకుంటూ...
ప్రొప్రైటర్: వేలూరు జయచంద్ర నాయుడు
Rohini Aqua Needs
D.No. 10-23-9/2, 3rd Lane, Christianpet, Kavali - 524201,
SPSR Nellore Dist., A.P. Cell: 98481 77247


వార్త
29 వార్షికోత్సవ
శుభాకాంక్షలు
JAI KARUNAMAYI
శ్రీ కరుణామయి చారిటబుల్ హాస్పిటల్
SRIEM Foundation
SRI VIJAYESWARIDEVI INSTITUTIONS FOR EDUCATION AND MEDICINE
Puligilapadu
Rapur (m), SPSR Nellore (Dt) A.P. India

# బల్లి పడటం వలన కలుగు ఫలితములు

తల మీద-లక్ష్మీకరం
నడి నెత్తి మీద-రోగం
కుడి నెత్తి-సోదరునకు భయం
నెత్తి వెనుక-తమ్ముడికి భయం
బ్రహ్మరంధ్రమునందు-మృత్యు భయం
ముఖమునందు-ధనలాభం
ముంగురుల మీద-హాని
కేశాంతమందు-వ్యసనం, మరణం
జుట్టు మీద-కష్టం
జడ మీద-పతికి మృత్యువు
ముచ్చిలిగుంటలో-భారం మోయుట
పాదమందు-కళ్యాణం
గండస్థలమందు(పురుషులకు)-బంధువులు వత్తురు (స్త్రీలకు-అశుభం, చెవి దగ్గర, చెంప మీద స్త్రీలకు శుభం)

**తల ముసుగుల మీద**

స్త్రీలకు: మిక్కిలి కీడు; వైధవ్య సూచన
చెవి మీద-దుర్వార్త వినటం
కనుబొమ్మల మీద-ధనలాభం
కనుబొమ్మల మధ్య-కలహ సూచకం
కుడి కన్ను-పరాజయం
ఎడమ కన్ను-అవమానం
ముక్కు మీద-కార్యహాని
ముక్కు కొనయందు-పరాజయం
ముక్కు పక్కన-మిత్రలాభం
మీసం మీద-అధిక లాభం
పై పెదవి యందు-భూ లాభం
కింది పెదవియందు-అన్న లాభం
నాలుకయందు-విద్యాలాభం
గడ్డం మీద-అపమృత్యువు
దంతాల మీద-భూమి నష్టం
మెడ వెనుక-మరణ భయం
ముందుతట్టు కంఠమందు-బుద్ధినాశనం
గొంతు ఎముక మీద-ఉభయ సంకటములు
రొమ్మున-జయం
గుండె మీద-అధైర్యం
పై కడుపున-పుత్రలాభం
బొడ్డు-భయం
కడుపు పక్కన-ఆరోగ్యం
భుజముల యందు-సహాయం తీసుకొనుట
రెక్కల యందు-యత్న కార్యభంగం
అరచేతియందు-ద్రవ్యలాభం
మోచేతియందు-సహాయ నాశనం
మణిబంధమున-గర్వభంగం
గోళ్లయందు-జంతు భయం
చంకయందు-ప్రేత భయం
నడుము వెనుక-వస్త్ర లాభం
పిరుదున-శయ్యా లాభం
తొడ వెనుక-విష భయం
తొడ మీద-సుఖం(స్త్రీకి-వ్యభిచారం)
తొడ మొదట-బరువు తగ్గుట
మోకాలియందు-వాహన లాభం
మోకాలి సంధియందు-వాహన భ్రష్టత్వం
మోకాలు కింద-వాతరోగం, వైద్య మూలక ధన వ్యయం
పిక్కల యందు-కార్యానుకూలం
మోకాలి కింద ఎముక మీద- వ్యాపార లాభం
పాదము ఎముక మీద-కార్యహాని
పాద సంధియందు-రోగం
పాదముల వెనుక-కారాగార ప్రవేశం
వేళ్లయందు-రోగం
అరికాళ్ల యందు-రాజ్యలాభం

# శరీరం అదురుట వలన కలుగు ఫలితములు

కుడిపక్క-మేలు; ఎడమపక్క-మధ్య ఫలం, నడినెత్తి-మృష్టాన్నం; నొసలు-మేలు; కుడి చెంప-రాజభయం; ఎడమ చేయి-ఉద్యోగం; స్త్రీలకు: కుడికన్ను-కీడు; ఎడమ కన్ను-శుభం; పురుషులకు: ఎడమ కన్ను-కీడు, కుడి కన్ను-మేలు; రెండు కళ్లు అదిరిన-మేలు; ముక్కు-రోగం; పై పెదవి-కలహం; కింది పెదవి-భోజన సౌఖ్యం; గడ్డం-లాభం, కుడి చెక్కిలి-ధనం; ఎడమ చెక్కిలి-దొంగల భయం; కుడి భుజం-సంభోగం; ఎడమ భుజం-కీడు; రొమ్ము-ధనం; చేతులు-వాహన లాభం; అరచేయి-సంతానం; కుడి తొడ-రాజభయం; మోకాళ్లు-జాడ్యము; అరికాళ్లు-సౌఖ్యము; పిక్కలు-ఆభరణ ప్రాప్తి.

వార్త జాతీయ దినపత్రిక కు 29వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

# శ్రీశైల దేవస్థానం

శ్రీశైలం - నంద్యాల జిల్లా.


శ్రీ స్వామివారు


శ్రీ అమ్మవారు

## నిత్యఅన్నప్రసాద వితరణ

ప్రయాగలో లక్షమందికి కానీ, కాశీలో రెండులక్షల మందికి కానీ, పవిత్ర గంగానది ఒడ్డున ఏడు లక్షల మందికిగానీ అన్నదానం చేస్తే ఎంత పుణ్యమో, శ్రీశైల మహాక్షేత్రంలో ఒక్కరికి చేసే అన్నదానం అంతటి పుణ్యాన్ని కలిగిస్తుందని స్కాందపురాణం చెబుతోంది. అందుకే సకల లో కారాధ్యమైన శ్రీశైలక్షేత్రాన్ని దర్శించే యాత్రికుల సౌకర్యం కోసం దేవస్థానం అన్నప్రసాదాలను అందజేస్తోంది.

### ఈ పథకంలో...

- ఈ పథకంలో కనీసం రూ.5,000/- లు లేదా ఆపైన ఎంత మొత్తమైనా శాశ్వత విరాళంగా చెల్లించవచ్చు
- శాశ్వత విరాళాల మొత్తాన్ని జాతీయ బ్యాంకు నందు శాశ్వత నిధిగా జమచేసి సదరు మొత్తంపై వచ్చు వడ్డీతో సంవత్సరంలో దాత కోరుకున్న ఒక రోజున, 10 సంవత్సరాల పాటు దాత గోత్రనామాలతో అన్నదానం జరిపించబడుతుంది.
- ఈ పథకానికి రూ. 1లక్ష ఆపైన చెల్లించిన వారిని ప్రత్యేక దాతలుగా గుర్తిస్తూ, గుర్తింపుకార్డునిచ్చి, నిబంధనల మేరకు వారికి ఆయా సదుపాయాలు కల్పించబడుతాయి.
- విరాళాలను ఆలయ సమీపంలో గల దేవస్థాన విరాళాల కేంద్రం నందు వ్యక్తిగతంగా చెల్లించవచ్చు లేదా కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 518101, పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పంపవచ్చును. ఆన్లైన్ ద్వారా కూడా విరాళాలు చెల్లించవచ్చును.
- శ్రీశైలమహాక్షేత్రంలో @ పుణ్యకార్యం చేసినా వేయింతలఫలం లభిస్తుందనే పురాణ వచనాన్ని మరువకండి.

ఇతర వివరములకు : కార్యనిర్వహణాధికారి, శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం '518101, ఫోన్ నెం. : 8333901351, 52, 53 మరియు www.srisalladevastanam.org. సందర్శించవచ్చును.

దేవస్థానానికి చెల్లించే అన్ని విరాళాలకు ఆదాయపు పన్ను నుండి సెక్షన్ '80జి' క్రింద మినహాయింపు కలదు.

శ్రీ స్వామి అమ్మవార్లసేవలో....

**యం. శ్రీనివాసరావు.** MA. M.E.d,

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి

# శుభ కార్యక్రమములకు శుభ సమయములు

**వివాహం:** మాఘ, ఫాల్గుణ, వైశాఖ, జ్యేష్ఠ మాసాలు శ్రేష్ఠం. మార్గశిర, కార్తిక మాసాలు మధ్యమం. చైత్ర, ఆషాఢ, శ్రావణ, భాద్రపద, ఆశ్వయుజ మాసాలు అధమం. శుక్ల పక్షంలో విదియ, తదియ, పంచమి, సప్తమి, నవమి, దశమి త్రయోదశి, చతుర్దశి, పౌర్ణమి తిథులు; బహుళ పక్షంలో పాడ్యమి, విదియ, పంచమి, సప్తమి, నవమి, దశమి తిథులు; ఆది, బుధ, గురు, శుక్ర, శనివారాలు; అశ్విని, రోహిణి, మృగశిర, మఖ, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, మూల, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలు; మేషం, వృషభం, మిథునం, కర్కాటకం, సింహం, తుల, కన్య, ధనుస్సు, మీన లగ్నాలు మంచివి. సప్తమ(7)వ స్థానంలో ఏ గ్రహం లేకుండా ఉండాలి. మీన రాశిలో సూర్యుడు ఉండగా చైత్ర మాసం వచ్చిన ఆ మాసంలో ముహూర్తం పెట్టరాదు. అష్టశుద్ధి చూసుకోవాలి. కుమార్తె వివాహానంతరం కుమారుని వివాహం చేయవలెను. కుమారునకు ముందు ఉపనయనం చేసి, తర్వాత కుమార్తెకు వివాహం చేయవచ్చు. ఏకోదరులకు ఆరు నెలల లోపు, వివాహం చేయరాదు. కానీ ఫాల్గుణ మాసంలో ఒకరికి, చైత్ర మాసంలో ఒకరికి వివాహం చేయవచ్చు. ఒకే ఇంటికి అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లను ఇచ్చి వివాహం చేయరాదు. ఇద్దరు సోదరులకు ఒకే లగ్నంలో ఒకే ఇంట్లో వివాహంగానీ, ఉపనయనంగానీ చేయరాదు. ఒకే లగ్నంలో కుమార్తెకు, కుమారునకు వివాహం చేయరాదు. ఒకే ఇంట్లో(ఒకే ఆవరణలో) మూడు వివాహాలు చేయరాదు.

**పునర్వివాహం:** భార్య పోయినవారు మళ్లీ వివాహం చేసుకోవాలనుకుంటే చనిపోయిన భార్య సంతానం జీవించి వున్న బేసి మాసం, బేసి సంవత్సరంలో; సంతానం లేకపోతే సరి మాసం, సరి సంవత్సరంలో వివాహం చేసుకోవచ్చు.

**నిశ్చయ తాంబూలములకు:** ఉభయ పక్షముల యందు విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, శుక్ల పక్షంలో ఏకాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులయందు; అశ్విని, పునర్వసు, పుష్యమి, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, ధనిష్ట, శతభిషం నక్షత్రాల్లో; ఆది, బుధ, గురు, శుక్ర, శనివారాల్లో; లగ్నమునకు 5-9 స్థానములందు పాపగ్రహాలు లేకుండా నిశ్చయ తాంబూలాలు తీసుకోవడం శుభప్రదం.

**పెండ్లికుమారుని, పెండ్లికుమార్తెను చేయుటకు:** మంచి తిథులతో కలిసిన ఆది, బుధ, గురు, శనివారాలు, పునర్వసు, పుష్యమి, అశ్విని, అనూరాధ, హస్త, చిత్త, స్వాతి, శ్రవణం, ధనిష్ట నక్షత్రాలు మంచివి. మంగళవారం పెండ్లికుమారుని, పెండ్లికూతురుని చేయరాదు. పసుపుకొమ్ములు కొట్టరాదు. సోమ, శుక్ర వారాలు మధ్యమం.

**పెండ్లిపీట:** పెండ్లిపీట ఆరు అంగుళాల ఎత్తు, ఎనిమిది అంగుళాల వెడల్పు, ముప్పై ఏడు అంగుళాల పొడవు ఉండేలా చేయించాలి.

**గర్భాదానం:** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారాలు; రోహిణి, మృగశిర, పునర్వసు, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, ధనిష్ట, శతభిషం, ఉత్తరాభాద్ర నక్షత్రాలు; వృషభం, కర్కాటకం, కన్య, తుల, ధనుస్సు, మీన లగ్నాలు, లగ్నశుద్ధి, అష్టమ శుద్ధి ఉండాలి. పంచ పర్వములు, వ్రత దినములు, శ్రాద్ధ దినములు, సంధ్యా సమయం పనికిరావు. గురు, చంద్ర, శుక్రబలాలు ఉండాలి. ఇద్దరిలో ఏ ఒక్కరికి నైధనతార కాకూడదు. వివాహం అయిన 16 రోజుల లోపు ముహూర్తం చూడవలసిన అవసరం లేదు.

**సత్యన్నారాయణ వ్రతము:** సత్యన్నారాయణ వ్రతం చేసుకొన్న రోజు రాత్రి గర్భాదానం చేయరాదు. గర్భాదానం అయిన తర్వాత మరుసటి రోజు సత్యన్నారాయణ వ్రతం చేసుకోవచ్చు.

**నిషేకము:** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారాలు; అశ్విని, రోహిణి, ఉత్తర, హస్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణం, శతభిషం, ఉత్తరాభాద్ర నక్షత్రాలు; వృషభం, మిథునం, కర్కాటకం, కన్య, తుల, ధనుస్సు, మీన లగ్నాలు, లగ్నశుద్ధి తప్పనిసరి. సంధ్యా, పర్వ, వ్రత, శ్రాద్ధ దినములు, పగటి వేళలు పనికిరావు. వయోవతియైన స్త్రీ రజస్వల కాలస్యంగా ఉంటే భర్తతో కలుపుటను నిషేకమంటారు.

**వివాహానికి మృతాశౌచ శంక:** వివాహ విషయంలో తండ్రి మరణిస్తే ఒక సంవత్సరం, తల్లి మరణిస్తే ఆరు మాసాలు, భార్య మరణిస్తే మూడు మాసాలు, పుత్రులుగానీ, సోదరులుగానీ మరణించిన ఒకటిన్నర మాసాలు, ఇతర జ్ఞాతులు మరణించిన ఒక మాసం విడిచిపెట్టి, వినాయక శాన్తి చేసి వివాహం చేసుకోవచ్చు.

**నవ వధూ ప్రవేశం:** వివాహం జరిగిన ఆరవ రోజున మొదలు పదహారు రోజులలోపు గృహ ప్రవేశం చేసేవారు తిథి, వార, నక్షత్రాలను పాటించకుండా గృహ ప్రవేశం చేయవచ్చు. ముహూర్తాలు చూడాల్సిన అవసరం లేదు.

విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి తిథులు; బుధ, గురు, శుక్ర వారాలు; అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, శ్రవణం, మఖ, మూల, పునర్వసు, జ్యేష్ఠ, ధనిష్ఠ, రేవతి నక్షత్రాలు; వృషభం, మిథునం, కర్కాటకం, సింహం, వృశ్చికం, ధనుస్సు, కుంభం, మీన లగ్నాలు, ద్వాదశ శుద్ధి తప్పనిసరిగా చూసుకోవాలి.

**గాజులు పెట్టటానికి:** 5వ నెలలోగానీ, 7వ నెలలోగానీ (బేసి నెలలలో) పెట్టాలి.

**పుంసవన, సీమంతములు:** విది, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి, పౌర్ణమి తిథులు; బుధ, గురు, శుక్ర వారాలు; రోహిణి, హస్త, చిత్త, స్వాతి, పుష్య, ఉత్తరాత్రయం, పునర్వసు, అనూరాధ, శ్రవణం, ధనిష్ఠ, శతభిషం, రేవతి నక్షత్రాలు; మేష, మిథున, తుల, ధను, కుంభ లగ్నాలు శుభం.

**పుంసవనమునకు:** 3వ మాసం; సీమంతమునకు 4,6,8 మాసాలు మంచివి.


ఉగాది శుభాకాంక్షలు
ప్రజలకు,
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
ఉగాది
శుభాకాంక్షలు.
గరుడాచార్యులు
ఆలయ ప్రధాన అర్చకుడు
మరియు ఆలయ అర్చక బృందము
కసాపురం


ఉగాది శుభాకాంక్షలు
పట్టణ ప్రజలకు, శ్రేయోభిలాషులకు
ఉగాది శుభాకాంక్షలు.
ఉగాది
HAPPY UGADI
వార్త అభిమాని
గుంతకల్లు


ఉగాది పర్వదిన శుభాకాంక్షలు
అరుణోదయ క్లినిక్
ప్రత్యేకతలు
ఊపిరితిత్తుల
సంబంధిత రోగాలకు
రక్తపోటు
మధుమేహము
టైఫాయిడ్
మలేరియా
డెంగ్యూ
డా॥ ఎస్. అనిల్‌కుమార్
MBBS., MD (Pulmonology)
సివిల్ అసిస్టెంట్ సర్జన్
డా॥ డి. అనంతకళ్యాణ్
MBBS., MD (Psychiatry),
NIMHANS, Bengaloor
స్మార్ట్ ల్యాబ్
స్టాండర్డ్ మెడికల్ అస్యూరెన్స్ ర్యాడికల్ టెక్నాలజీ ల్యాబొరేటరి
H.I.V., H.C.V., V.D.R.L, H.B.S. Ag
రక్త పరీక్షలు మూత్ర పరీక్షలు
మల పరీక్షలు స్వాబ్ పరీక్షలు
బయాప్సీ పరీక్షలు
హార్మోన్స్ మరియు కల్చర్ పరీక్షలు
ప్రత్యేక పరీక్షలు
ECG
బి.విజయ్ రావు
B.Sc., DMLT
Cell : 9866779055, 8985993003, Ph : 08552-295222

# జననకాల నక్షత్రముల సూక్ష్మ ఫలములు

**1. అశ్విని:** అనుకూలవంతుడు, శౌర్యవంతుడు, అందగాడు, సమర్థుడు, గొప్ప శరీరం కలవాడై ఉంటాడు.

**2. భరణి:** విద్యావంతుడు, ఆరోగ్యవంతుడు, మనస్థైర్యం గలవాడు విషయ గ్రహణం గలవాడు, యదార్థంగా భాషించువాడు, కచ్చితమైన నిర్ణయాలు తీసుకునేవారై ఉంటారు.

**3. కృత్తిక:** న్యాయశాస్త్రం తెలిసినవాడు, భోజన ప్రియుడు, అధికారం చెలాయించేవాడు, ఆత్మాభిమానం కలవాడై ఉంటాడు.

**4. రోహిణి:** మంచి రూపం, స్థిరమైన ఆలోచనలు గలవాడు, అభిమానవంతుడు, సుఖ జీవనం గడుపువాడు, మంచి ప్రవర్తన, తేజోవంతుడై ఉంటాడు. స్త్రీ జన్మించిన సంతానవంతురాలు, సౌందర్యవంతురాలు, కీర్తి ప్రతిష్ఠలు కలిగి పూర్ణాయువుతో ఉంటుంది.

**5. మృగశిర:** ధనార్జనలో పై చేయి గలవాడు, శత్రువులను జయించువాడు, చురుకైన ప్రవర్తన గలవాడు, కోపం గలవాడు; స్త్రీ అయితే రూపవతి, సంతోషం, మంచీ మర్యాదా కలిగి, ధర్మపు నడక, పుత్ర సంతానం కలిగి ఉంటుంది.

**6. ఆరుద్ర:** శూరవంతుడు, సాహస కార్యాలు చేసేవాడు, క్రయ-విక్రయాలలో ఆరితేరినవాడు, కృతఘ్నుడు, క్రౌర్య స్వభావం గలవాడు, చీకూ చింతా లేనివాడిగా ఉంటారు. స్త్రీ జన్మిస్తే సతతం కలహించుకొంటూ దుష్కార్యం చేసే స్వభావం కలిగి ఉంటుంది.

**7. పునర్వసు:** రూపలావణ్య యుక్తుడు, ఆలోచించి కార్యాలు సాధించువాడు, ఉన్నదాంతో తృప్తి పడేవాడు; స్త్రీ పుట్టిన శాంతి స్వభావం గలదై తమవారితో ప్రేమతో మెలగుతుంది. సహనం కలిగి ధార్మిక కార్యాలు చేసేవారుగా ఉంటారు.

**8. పుష్యమి:** కామోద్రేకాలు గలవాడు, స్థిర బుద్ధి గలవాడు, శుభ్రంగా ఉండేవాడు, మంచి చదువు గలవాడు; స్త్రీ పుట్టిన రూపవతియై ధార్మిక ప్రవర్తనలో దేవ బ్రాహ్మణులను తృప్తి పరుస్తుంది.

**9. ఆశ్లేష:** సుఖ సౌఖ్యాలు అనుభవించేవాడు, క్రూర స్వభావం గలవాడు, వ్యసనాలు గలవాడు; స్త్రీ జన్మించిన అధికంగా మాట్లాడటం, క్రూర స్వభావం కలిగి, కలహాలందు ఆసక్తి కలిగి ఉంటుంది.

**10. మఖ:** నలుగురిలో క్రూరుడనిపించుకుంటాడు. అధిక కోపం, వాదనలో దక్షుడు అనిపించుకుంటాడు. స్త్రీ పుట్టిన గౌరవ ప్రతిష్టలు, దేవతా గురుభక్తి కలిగి ఉంటుంది.

**11. పూర్వఫల్గుణి:** ధనికుడు, ధార్మిక స్వభావి, నృత్య శాస్త్రాభిమానం కలిగి వుంటాడు; స్త్రీ జన్మించిన నలుగురిలో మంచి పేరు సంపాదించుకుంటుంది. సంతానం, ధనవంతురాలు, శత్రువులను జయించే ధైర్యం కలిగి ఉంటుంది.

**12. ఉత్తర ఫల్గుణి:** శత్రవులను జయించేవాడు, సుఖసౌఖ్యాలు అనుభవించేవాడు, ధనవంతుడై వుంటారు. స్త్రీ జన్మించిన ప్రేమ కలిగి, యదార్థంగా మాట్లాడటం, ఇంటి పనులలో నేర్పరియై ఉంటుంది.

**13. హస్తా:** విద్యావంతుడు, ధనవంతుడు, పరులకు మేలు చేసేవాడు, సౌఖ్యవంతుడు, ధైర్యసాహసాలు గలవాడు; స్త్రీ పుట్టిన గుణవంతురాలు, సౌందర్యవతి, గౌరవ ప్రతిష్టలు కలిగి ఉంటుంది.

**14. చిత్తా:** వస్త్రధారణలో అభిలాష గలవాడు, ప్రయాణాల్లో ఎక్కువ సమయం గడిపేవాడు, ధనవంతుడు, భోగభాగ్యాలు అనుభవించేవాడు; స్త్రీ జన్మించిన రూపవతి, ఆభరణాలు ధరించటం, సౌఖ్యాలు అనుభవించేవారై ఉంటారు.

**15. స్వాతి:** ధర్మ ప్రవర్తన గలవాడు, వ్యవహారాల్లో పై చేయి, విద్యావంతుడు, మంచి నడత గలవారై ఉంటారు.

**16. విశాఖ:** సూక్ష్మంగా విచారించేవాడు, ఓర్వలేనితనం గలవాడు, ఇంద్రియ నిగ్రహం గలవాడు, దయాదాక్షిణ్యం గలవాడు; స్త్రీ జన్మించిన మనోహర శరీరం, బంధువుల పట్ల ప్రేమ కలిగి, తీర్థ యాత్రల పట్ల అభిలాష కలిగి ఉంటుంది.

**17. అనూరాధ:** శూరత్వం, విదేశాల్లో ఉండేవాడు, రాజకీయ కార్యాలంటే ఆసక్తి, రూపవంతుడు; స్త్రీలు పుట్టిన ఉపకారం చేయటం, తగిన స్నేహితులు కలిగి, సౌందర్యవంతులుగా ఉంటారు.

**18. జ్యేష్ట:** పురుషుడు పుట్టిన ధనవంతుడు, శ్రమకోర్చువాడు, అసత్యమందు జంకేవాడు; స్త్రీలు జన్మించిన అధిక ప్రేమ, అధిక కోపం గలవారై ఉంటారు.

**19. మూల:** ధనవంతుడు, ఆత్మాభిమానం గలవాడు, సౌఖ్యవంతుడు, ధర్మ శాస్త్ర ప్రవర్తన గలవాడు, బంధువులను ఆదరించువాడు, స్త్రీలు పుట్టిన విద్యాధనం కలిగి, స్వల్ప సౌఖ్యాలు గలవారై ఉంటారు.

**20. పూర్వాషాఢ:** వినయ విధేయతలు గలవారు, ప్రసన్న వదనం, త్యాగ గుణం గలవారుగా ఉంటారు. స్త్రీలు జన్మించిన ఆదరాభిమానం కలిగి, విశాలమైన నేత్రాలు కలిగి వుంటారు.

**21. ఉత్తరాషాఢ:** ధార్మికుడు, విశ్వాస యోగ్యుడు, సంతానం గలవాడు, సౌందర్యవంతుడు, మంచి భార్య గలవాడై ఉంటాడు. స్త్రీలు జన్మించిన అనురాగపూరిత మనస్సు, భోగభాగ్యాలు అనుభవించేవారై ఉంటారు.

**22. శ్రవణం:** పాండిత్యం గలవాడు, ఉదార స్వభావం గలవాడు, వాదనలో సమర్థుడు, విజయం పొందేవాడు; నస్త్రీలు జన్మించిన ధర్మ ప్రవర్తన కలిగి వుంటారు. దానధర్మాలు చేస్తారు.

**23. ధనిష్ట:** దురలవాట్లు, క్రూర స్వభావం కలిగి వుంటాడు. స్త్రీలు జన్మించిన ఇతిహాసమందు ఆసక్తి, తోటి స్త్రీలను ఆదరించటం, ధర్మ ప్రవర్తన కలిగి ఉంటుంది.

**24. శతభిషం:** కపటం లేనివాడు, దుష్టుడు, భార్య పట్ల అధిక ప్రేమ గలవాడు; స్త్రీలు జన్మించిన దేవతా, గురుభక్తి, ఇంటి పనులలో నేర్పరులై ఉంటారు.

**25. పూర్వాభాద్ర:** దురలవాట్లు, పర స్త్రీల పట్ల ఆసక్తి గలవారిగా ఉంటారు. స్త్రీలు జన్మించిన ధనవంతురాలు, దైవభక్తి కలిగి, సత్సంతానం, వినయ విధేయత ప్రవర్తన గలవారిగా ఉంటారు.

**26. ఉత్తరాభాద్ర:** స్త్రీ సంతానం గలవాడు, ధార్మిక కార్యాలు చేసేవాడు, శత్రువులను జయించేవాడై ఉంటాడు. స్త్రీలు పుట్టిన గౌరవ ప్రతిష్టలు, ఓర్పు కలిగి వుంటారు.

**27. రేవతి:** ధనవంతుడు, సౌందర్యవంతుడు, నలుగురిలో పేరు సంపాదించుకుంటాడు; స్త్రీలు జన్మించిన శారీరక పుష్టి కలిగి, ఆచారవంతురాలై ఉంటారు.

## గణేశుని పూజలో తులసిని ఎందుకు వాడకూడదు?





వినాయక చతుర్థినాడు అనేక వ్రతాలను, పువ్వులనూ తీసుకువచ్చి ఆరాధిస్తాము. కానీ ఆ పత్రాల్లో తులసి ఉండదు. సర్వదేవతలకు ఎంతో పవిత్రమైన తులసిని విఘ్నేశ్వరుడు మాత్రం ఇష్టపడక పోవడానికి కారణం ఏమిటంటే పూర్వం భగీరథ తీరంలో వినాయకుడు సంచరిస్తుండగా ధర్మధ్వజ యువరాణి గణేశున్ని చూసి మోహించి వివాహం చేసుకోమంది. అందుకు గణేశుడు కాదనటంతో ధర్మధ్వజ యువరాణి కోపించి బ్రహ్మచారిగా ఉండమని శపించింది. అందుకు ప్రతిఫలంగా విఘ్నేశ్వరుడు ప్రతిశాపమిస్తూ దీర్ఘకాలం ధర్మధ్వజ యువరాణిని రాక్షసుని చెంత ఉండమని శపించాడు. గణేశుని శాపానికి చింతించిన రాకుమార్తె వినాయకుని మన్నించమని వేడుకొంది. అప్పుడు వినాయకుడు శాంతించి, కొంతకాలం నీవు రాక్షసుని దగ్గర ఉండి, ఆపై పవిత్రమైన తులసిగా జన్మిస్తావు అని చెబుతాడు. అందుకనే వినాయకుడు తులసిని తన అర్చనలో ఇష్టపడడు.

## గురువారం తిరుమల శ్రీ వేంకటేశ్వరుడిని మూడు రూపాలతో చూడవచ్చా ?



గురువారం రోజున శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులకు మూడు రూపాలతో దర్శనమిస్తాడు. గురువారం ఉదయం రెండవ అర్చన అయిన తర్వాత శ్రీ వేంకటేశ్వరుడు ఆభరణాలూ, అలంకంణలూ లేకుండా దర్శనమిస్తాడు. నొసటన సన్నని నామము మాత్రం ఉంటుంది. ఆ సమయంలో స్వామి వారి నేత్రాలని దర్శించి తరించవచ్చును. రాత్రి తోమాల సేవ అయిన తర్వాత పూలంగి సేవలో దర్శనమిస్తారు. అనగా గురువారం ఉదయం సకలాభరణములతోనూ రెండవ అర్చన తర్వాత ఆభరణాలు లేకుండా, రాత్రికి పుష్పాలంకరణతో దివ్య దర్శనాన్ని భక్తులకు అందిస్తారు శ్రీ వేంకటేశ్వరస్వామి.

## కోరిన కోరికలు తీరాలంటే ఏ మాసంలో ఏ అభిషేకం పరమేశ్వరునికి చేయాలి ?



చైత్రమాసము చెరుకురసంతో, వైశాఖమాసము గంధంతో, జ్యేష్ఠ మాసము ఫలములతో, ఆషాఢమాసము క్షీరముతో, శ్రావణమాసము పంచదారతో, భాద్రపదమాసము ఆవుపాలతో, ఆశ్వయుజ మాసము అన్నముతో, కార్తీక మాసము దీపాలతో (అలంకరణ), మార్గశిర మాసము నెయ్యితో, పుష్యమాసం తేనెతో, మాఘమాసము నీటితో, ఫాల్గుణమాసము పెరుగుతో అభిషేకిస్తే స్వామి సంతృప్తుడై కోరిన కోరికలు తీరుస్తాడు.

## గురుపుష్య యోగం /రవి పుష్య యోగం

గురువారం నాడు పుష్యమీ నక్షత్రం కలిసివస్తే దానిని గురుపుష్యయోగంగా భావిస్తారు. ఆనాడు లక్ష్మీనారాయణలను పూజిస్తే విశేష ధనయోగం లభిస్తుందని చెబుతారు. అన్నికోరికలూ నెరవేరతాయి. అమావాస్యతో కలిసివచ్చే సోమవారం... శివుని పూజకు, శనివారంతో కలిసివచ్చే త్రయోదశిని శనిదోష నివారణకు, మంగళవారంతో కలిసివచ్చే చతుర్థిని వినాయకుని పూజకు, సప్తమితిథితో కూడిన ఆదివార ముభానుసప్తమి ఈ రోజున సూర్యఆరాధనకు ఎంతో శ్రేష్ఠమైనది. ఆ రోజున గురువును పూజించడం, ఆవుకు బెల్లం, తినిపించడం ద్వారా గురుగ్రహ దోషాలు తొలగిపోతాయని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈరోజు దక్షిణామూర్తి, శివుడు, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి స్తోత్రపఠనము. ప్రత్యక్షంగా గురువుగారి ద్వారా పొందిన మంత్రములు సాధనచేయుటకు దీక్షగా ప్రారంభించుటకు శ్రేష్ఠమైనది. గురు పుష్యమిరోజున కొత్త కార్యక్రమాలను ప్రారంభించవచ్చు. విద్య ఉద్యోగం గృహనిర్మాణము నూతన విలువైన వస్తువులు ఆభరణాలు కొనుగోలుకు మంచిది పెళ్లిప్రయత్నాలు, పెళ్లిచూపులు పనికిరావు. ఈ రోజున ప్రారంభించిన ఏ కార్యక్రమం అయినా అంచలంచలుగా ఎదుగుతుందని మనశాస్త్రాలు చెబుతున్నది.

పుష్యమి నక్షత్రంతో కూడిన ఆదివారం రవి పుష్యమిగా భావిస్తాము. ఈ రోజున సూర్య ఆరాధన ఎంతో శ్రేష్ఠమైనది. ఈ రోజు మంత్రాన్నిష్ఠానమునకు కొత్త కార్యక్రమాలు ప్రారంభించుటకు పోటీపరీక్షలకు చదువుకొనుట, యోగా, సూర్యనమస్కారాలు చేయుట ప్రారంభించడం, ఏదైనా పుణ్యకార్యక్రమము ప్రారంభించుటకు, టెండర్లు, ఎంతోమంచిది.



# 2025-2026 లో మేషరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 02 | వ్యయం - 14 | రాజ - 05 | అవ - 07 |

అశ్విని 1, 2, 3, 4 పాదములు, భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1వ పాదముల యందు జన్మించిన వారు.
"చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మేషరాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

**మేషరాశి వారికి ఈ సంవత్సరం ద్వితీయ తృతీయ స్థానాలలో గురువు, వ్యయ స్థానాలలో శని, వ్యయ, లాభ స్థానాలలో రాహు, పంచమ, షష్టమ స్థానాలలో కేతువు, రవి చంద్ర గ్రహాలు గురు శుక్ర మౌఢ్యమి నిర్దిష్టమైన ఫలితాలు సూచిస్తున్నాయి. ఏలినాటి శని ప్రభావం ప్రారంభమైంది. ఈ సంవత్సరం మంచి ఫలితాలు ఏర్పడతాయి. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం నవ దుర్గ పాశుపత హోమం జరిపించండి. మెడలో లేదా చేతికి శక్తి కంకణం ధరించండి. అనుకూల ఫలితాలు ఎక్కువగా అందుకోగలరు.** ప్రజా సంబంధ బాంధవ్యాలతో కూడుకున్న వ్యాపారాలు ధనాదాయాన్ని అందుకుంటాయి. పెట్టిన పెట్టుబడులకు తగిన ఆదాయాన్ని అందుకోగలుగుతారు. మంచి మాట తీరు స్పష్టత వాక్చాతుర్యాన్ని కనబడచగలుగుతారు. కానీ మిస్టమినికేషన్ జరిగే అవకాశం ఎల్లప్పుడూ పొంచి ఉంటుంది. ఈ విషయాలతో తగు జాగ్రత్తలు అవసరం. అనవసరమైన వివాదాలలో ఇరుక్కునే అవకాశం ఉంది. కుటుంబపరమైనటువంటి అంశాలలో స్వల్పమైన పురోగతిని మాత్రమే సాధిస్తారు. ఎంత సహాయం చేసినప్పటికీ కొంతమంది ఎదగలేకపోవడం మీకు తలనొప్పిగా మారుతుంది. సహోదర సహోదరి వర్గంతో కొన్ని విషయాలలో వివాదాలు ఏర్పడే అవకాశం ఉంది. స్థిరాస్తులను కొనుగోలు చేయాలనే ఆలోచనలు బలపడతాయి. శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు. పనులలో పురోగతి సాధిస్తారు. ప్రయత్న కార్యసిద్ధి లభిస్తుంది. గృహనిర్మాణ ఆలోచనలు కలసి వస్తాయి. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. వృత్తి ఉద్యోగాలు అగ్ని పరీక్షలుగా మారతాయి. ఫైనాన్స్ స్కీములు షేర్లకు షేర్‌మార్కెట్లకు ధనం సంపాదించాలన్న ఆలోచనలకు దూరంగా ఉండండి. వాయిదా పద్ధతుల్లో కొన్ని కొనుగోళ్ళను చేయగలుగుతారు. కొంత కాలం ఉ ద్యోగానికి సెలవులు పెట్టి అదనపు ఆదాయం మార్గాలను అన్వేషిస్తారు. కీళ్ల నొప్పులు నడుము నొప్పి నీరసము ఇబ్బందులుగా మారతాయి. దీర్ఘకాలికమైన అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉంది అప్రమత్తంగా ఉండండి.

ఈ సంవత్సరం స్త్రీలకు అనుకూలఫలితాలు ఎక్కువగా గోచరిస్తున్నాయి. అనుకున్నచోట అనుకున్న విధంగా ఉన్నతవిద్యను అభ్యసిస్తారు. బంధువులలో పేరు ప్రతిష్ఠలు నిలబెట్టుకోవడానికి ఎక్కువగా శ్రమిస్తారు. సమాజంలో మీ సామర్థ్యం నిలబెట్టుకోవడానికి విశేషంగా శ్రమిస్తారు. మీకు ఇష్టమైన ఉద్యోగప్రాప్తి కలుగుతుంది. ఆరోగ్యపరంగా జాగ్రత్తలు అవసరం అవుతాయి. రాజకీయంగా అదృష్టంవరిస్తుంది. శ్రమకు తగిన ఫలితం రాకపోయినా ఎంతోకొంత ప్రయోజనాన్ని పొందుతారు. అనువంశికంగా రావలసిన ఆస్తుల విషయంలో వివాదాలు ఏర్పడతాయి. కొంతమందిని ఆదర్శంగా తీసుకొని విద్యాసంబంధితమైన విషయాల్లో, పోటీపరీక్షలకు సంబంధించిన విషయాల్లో విజయవంతమైన ఫలతాలు సాధిస్తారు. చేతివృత్తుల పనివారికి, అలంకారవస్తువులు అమ్మేవారికి బ్యూటీపార్లర్ నడిపేవారికి బాగంది. వైద్య, న్యాయవృత్తులలోనివారికి, సాంకేతిక రంగంలోనివారికి అనుకూలఫలితాలు, ఉన్నత చదువులు చదవాలని భావించేవారికి మనోవాంఛ తీరుతుంది. ఉద్యోగంలో ప్రాధాన్యత పెరుగుతుంది.




# ధరలు పోల్చండి!

నగల ధరలు కంపేర్ చేసేటప్పుడు ఈ డిజైన్ అలా ఉంది.. పనితనం ఇలా ఉంది.. అని మార్కెట్‌లో తికమక పెడుతున్నారా? లలితా జ్యూవెల్లరిలో మీకు నచ్చిన నగకు ఎస్టిమేట్ స్లిప్ తీసుకోండి. ఆ నగను మొబైల్‌లో ఫొటో కూడా తీసుకోండి. రెండింటిని పెట్టుకుని నాలుగైదు షోరూంలలో కంపేర్ చేయండి. ఎక్కడ ధర తక్కువగా ఉంటే.. అక్కడే కొనండి!

## లలితా జ్యూవెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



## 2025-2026 లో
# వృషభరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 05 | రాజ - 01 | అవ - 03 |

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి 4 పాదములు, మృగశిర 1, 2 పాదముల యందు పుట్టినవారు మరియు "ఈ, ఊ, ఏ, ఓ, వా, వీ, వు, వె, వో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు వృషభరాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

**వృషభ రాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమఫలితాలు గోచరిస్తున్నాయి. ఈ సంవత్సరం లగ్నం ద్వితీయ స్థానాలలో గురువు, చతుర్ధ పంచమ స్థానాలలో కేతువు, లాభ దశమ స్థానాలలో రాహువు, లాభ స్థానాలలో శని, రవి చంద్ర గ్రహాలు, గురు శుక్ర మౌఢ్యమి ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం విజయ దుర్గ పాశుపత హెూమం జరిపించండి. మెడలో కౌముది రూపు ధరించండి.** అనుకూల ఫలితాలు ఎక్కువగా అందుకోగలరు. పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి వ్యూహ ప్రతివ్యూహాలు రచనలు చేస్తారు. అనుకూల వాతావరణంలో నైనా ప్రతికూల వాతావరణంలో నైనా అనుకూల ఫలితాలు సాధించడానికి శ్రమిస్తారు. శ్రమిస్తున్నట్లుగా కనబడకపోయినా మీరు చేస్తున్న శ్రమ ఏమిటో మీకు మీ సన్నిహిత వర్గానికి తెలుస్తుంది. విద్యా వ్యాపార సంస్థలు హాస్పిటల్స్ బాగా అనుకూలిస్తాయి. నూతన పరిశ్రమల వ్యాపారస్తులు రిటైల్ వ్యాపారాలు డిస్ట్రిబ్యూషన్ వంటి వ్యాపారాలు ప్రారంభిస్తారు. సంతాన పురోగతి బాగుంటుంది. స్థలము లేదా పొలమును కొనుగోలు చేయాలన్న ఆలోచనలు సంవత్సర ద్వితీయార్థంలో కలిసి వస్తాయి. కొన్ని దీర్ఘకాలికమైన పెట్టుబడులు పెట్టాలన్న ఆలోచనలు కలలు నెరవేరుతాయి. విద్యాసంబంధమైన విషయాలలో మొదట్లో అనుకూల ఫలితాలు రాకపోవచ్చు. ద్వితీయ ప్రయత్నంలో అనుకూలిస్తాయి. పోటీ పరీక్షలు గవర్నమెంట్ ఉద్యోగం ప్రైవేట్ ఉద్యోగం సివిల్ సర్వీసుల కోసం చేసే ప్రయత్నాలలో అనుకూల మార్పులు ఈ సంవత్సరం విద్యలో కలుగుతాయి. విదేశాలలో చదువుకోవాలన్న ఆలోచనలలో మార్పులు ఏర్పడతాయి. వ్యాపారంలో అవసరాల నిమిత్తం పెట్టుబడులు అధికంగా చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయి. ఆదాయం మాత్రం రొటేషన్‌ల రూపంలో ఉంటుంది. ఆరోగ్య విషయాలలో జాగ్రత్తల అవసరం. వాతావరణంలో వచ్చే మార్పుల కారణంగా తొందరగా అనారోగ్యాల బారిన పడడం నీరసము పని చేయలేనటువంటి స్థితికి కారణమవుతుంది. అప్రమత్తంగా ఉండండి. కుటుంబం నుంచి వేరు పడాలని ఆలోచనలు మీకు లేనప్పటికీ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉంటాయి. కొత్త భాషలు సంగీతం నాట్యం కళా సంబంధమైనవి నేర్చుకోవాలన్న ఆలోచనలు నెరవేరుతాయి. డ్రైవింగ్ స్విమ్మింగ్ కరాటే నేర్చుకోవాలన్న ఆలోచనలు కలిసి వస్తాయి. సంతానానికి సంబంధించిన అంశాలలో పురోగతిని సాధించగలుగుతారు.

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఎక్కువగా అనుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి. కుటుంబ పురోగతి బాగుంటుంది. మీకు అత్యంత ఇష్టమైన విద్యలో రాణిస్తారు. మీ సన్నిహిత బృందంలోనే మీకు మంచి జరగకూడదని, మీరు వైఫల్యాలపాలు కావాలని కోరుకునేవాళ్ళు ఎక్కువగా ఉంటారు. జాగ్రత్తవహించండి. మనోధైర్యంతో చాలా సమస్యలు ఎదుర్కొని పరిష్కారమార్గాలు అన్వేషిస్తారు. సౌకర్యవంతమైన మంచి ఉద్యోగము లభిస్తుంది. కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటారు. సంవత్సర ద్వితీయార్థంలో ఆర్థిక సర్దుబాట్లు కొన్ని చికాకులు తెప్పిస్తాయి. కొన్ని అవమానాలను, సంఘటనలను మీకు అనుకూలంగా మలచుకుంటారు. ఇలాంటి వైఖరి మంచి మార్పుకు కారణంఅవుతుంది. కష్టబడి చదువుకున్న చదువు, తద్వారా వచ్చిన ఉద్యోగం అడుగడుగునా మిమ్ములను రక్షిస్తుంది. విదేశాలలోని వారికి గ్రీన్‌కార్డు లభిస్తుంది. విద్యాపరంగా అఖండమైన అభివృద్ధిని సాధిస్తారు. సాంకేతిక విద్యలోనూ రాణిస్తారు.


Lalithaa
11 నెలల నగలు పథకం
FREE & FLEXI
బంగారం ధర పెరిగినా, తగ్గినా మీకే లాభం
100% తరుగు లేదు
అన్ని బంగారు నగలకు వర్తిస్తుంది
లలితా జ్యూవెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్ళూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16
హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2025-2026 లో మిధునరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 14 | వ్యయం - 02 | రాజ - 04 | అవ - 03 |

మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదముల యందు పుట్టినవారు "కా, కి, కు, ఘం, ఙ, ఛ, కే, కో, హా" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మిధునరాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

**మిధునరాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమఫలితాలు గోచరిస్తున్నాయి. వ్యయ , లగ్న స్థానాలలో గురువు, దశమ స్థానాలలో శని తృతీయ చతుర్థ స్థానాలలో కేతువు, దశమ భాగ్య స్థానాలలో రాహువు, రవి చంద్ర గ్రహాలు గురు శు క్ర మౌఢ్యమి నిర్దిష్టమైన ఫలితాలు సూచిస్తున్నాయి. వ్యక్తిగత జాతకంలో గురుగ్రహ స్థానాన్ని, శని గ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని గురువు, శని గ్రహాలకు శాంతి జరిపించుకున్న యెడల ఈ సంవత్సరం ప్రయోజనకరమైన అంశాలు ఏర్పడతాయి. అన్నిటిలోనూ విజయాన్ని సాధిస్తారు. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం అమృత పాశుపత హోమం జరిపించండి. మెడలో వీర ఖడ్గం రూపు ధరించండి. అనుకూల ఫలితాలు ఎక్కువగా అందుకోగలరు.** వృత్తి ఉద్యోగాలపరంగా ఉడుదుడుకులు సూచిస్తున్నాయి. సహోదర సహోదరి వర్గంతో విభేదాలు ఏర్పడవచ్చు. బంధువర్గంలో ఒక వర్గంతో విభేదాలు ఏర్పడవచ్చు. శుభకార్యాలకు సంబంధించిన విషయాలలో పదేపదే ఆటంకాలు వస్తాయి. శక్తిసామర్థ్యాలకు తగిన గుర్తింపు లభించదు. మీ శక్తి సామర్థ్యాలను ఇతరులు సొమ్ము చేసుకుంటారు. నిరుద్యోగం వల్ల ఇబ్బందులు ఏర్పడతాయి. గతంలో అప్పుగా ఇచ్చిన ధనాన్ని వసూలు చేసుకోవడం కష్టం అవుతుంది. మీరు చెల్లించవలసిన రుణాలకు గాను కొన్ని స్థిరాస్తులు అమ్మాలని ప్రయత్నిస్తారు. అమ్ముడుపోక ఇబ్బంది పడతారు. సమస్యల పరిష్కారానికి విదేశాలు వెళ్లి ఏదో ఒక ప్రయత్నం చేద్దామని ఆలోచిస్తారు. ఈ ప్రయత్నాలు స్వల్పంగా మాత్రమే ఫలిస్తాయి. ఆరోగ్యపరమైన విషయాలలో శ్రద్ధ వహించాలి. సంఘంలో పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి. మీకు అనుభవం లేని నూతన రంగంలో అడుగుపెట్టి కొద్దిపాటి విజయాలను నమోదు చేసుకోగలుగుతారు. ఆర్థిక పరిస్థితి ఒడిదుడుకులుగా ఉంటుంది. శారీరిక మానసిక శ్రమ పెరుగుతుంది. స్థిరమైన జీవనాధారం కలుగుతుంది అమ్మకాలు కొనుగోళ్లకు సంబంధించిన వ్యవహారాలలో మిశ్రమ లాభాలను అందుకోగలుగుతారు. నూతన ఆరోగ్య సూత్రాలు పాటించి లాభపడతారు. ప్రేమ పెళ్లిళ్లు వికటిస్తాయి. వైవాహిక జీవితంలో అన్యున్నత లోపించడం వలన విడాకులు తీసుకుంటారు. వృత్తి ఉ ద్యోగాల కారణంగా భార్యాపిల్లలకు కొంతకాలం దూరంగా ఉండవలసిన స్థితి ఏర్పడుతుంది. సభలు సమావేశాలు వ్యూహ ప్రతి వ్యూహాలు ఒకటేమిటి మీరు సర్వశక్తులను వినియోగించడం వలన లాభపడతారు. కొత్త కొత్త ఆలోచనలు వస్తాయి. వాటిని అమలు పరుస్తారు. ఉన్నత విద్య వైద్య విద్య కోసం చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. స్నేహితుల ద్వారా మంచి సమాచారాన్ని అందుకుంటారు.

ఈ సంవత్సరం ఈ రాశి స్త్రీలకు యోగవంతమైన కాలంగా చెప్పవచ్చు. మిమ్ములను తక్కువగా చూసినవారి పట్ల చిన్నచూపు చూసినవారి పట్ల ఈ సంవత్సరం తగిన గుణపాఠం చెబుతారు. మంచి ఉద్యోగం సంపాదించి ఆర్థికంగా పుంజుకొని అందరిముందు సగర్వంగా నిలబడగలుగుతారు. ఎవరైతే మిమ్మల్నిహీనంగా చూసారో వారే మిమ్మల్ని పొగిడే పరిస్థితి ఏర్పడుతుంది. విద్యాసంబంధమైన విషయాలలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తారు. వివాదాలకు దూరంగా చేతనైనంతవరకు కుటుంబాన్ని నడిపిస్తారు. అధికారులతో సహోద్యోగులతో స్నేహభావంతో మెలగండి.


Magic
OLD GOLD
Exchange
Lalithaa
నగల బుకింగ్ పథకం
ఖర్చు లేకుండా,
పాత నగల అదే బరువుకు కొత్త నగ!
100% తరుగు లేదు
5 to 11 month scheme
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16
హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2025-2026 లో కర్కాటకరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 8 | వ్యయం - 02 | రాజ - 07 | అవ - 03 |

పునర్వసు 4వ పాదము, పుష్యమి 1, 2, 3, 4 పాదములు, ఆశ్లేష 1, 2, 3, 4 పాదముల యందు పుట్టిన వారు
"హి, హు, హే, హో, డా, డీ, డూ, డే, డో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కర్కాటకరాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

కర్కాటక రాశివారికి **ఈ సంవత్సరం సాధారణ ఫలితాలు సూచిస్తున్నాయి. లాభ వ్యయ స్థానాలలో గురువు, భాగ్య అష్టమ స్థానాలలో రాహువు, ద్వితీయ తృతీయ స్థానాలలో కేతువు, భాగ్య స్థానంలో శని, రవి చంద్ర గ్రహాలు, గురు శుక్ర మౌఢ్యములు ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. ఈ సంవత్సరం పాత కార్యక్రమాలు పునర్ ప్రారంభించగలుగుతారు. అయిన వాళ్ళ సహాయాన్ని అందుకో గలుగుతారు. కొత్త కార్యక్రమాల పట్ల రూపకల్పన ప్రారంభిస్తారు. వ్యక్తిగత జాతకంలో గురుగ్రహ స్థానాన్ని, శని గ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని గురువు, శని గ్రహములకు శాంతి జరిపించుకున్న యెడల ఈ సంవత్సరం ప్రయోజనకరమైన అంశాలు ఏర్పడతాయి. అన్నిటిలోనూ విజయాన్ని సాధిస్తారు. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం హనుమత్ పాశుపత హోమం జరిపించండి. మెడలో లేదా చేతికి సర్వ దోష నివారణ కంకణం ధరించండి. అనుకూల ఫలితాలు ఎక్కువగా అందుకోగలరు.** కఠినమైన సవాళ్లను సమస్యలను ఒంటరిగా ఎదుర్కోవలసి వస్తుంది. అందరూ తోడుగా ఉన్న ఒంటరిగా ఉన్నట్లుగానే అనిపిస్తుంది. ఆర్థిక విద్యాపరమైన విషయాలు అనుకూలిస్తాయి. ఉద్యోగంలో భద్రత ఏర్పడుతుంది. సామర్థ్యానికి తగిన ఉద్యోగం వస్తుంది. అయితే జీతం తక్కువగా ఉంటుంది. కుటుంబ పరమైన విషయాలలో దీర్ఘకాలిక సమస్యలు తొలగిపోతాయి. కొత్త సమస్యలు పుట్టుకు వస్తాయి. విదేశీయాన సంబంధమైన విషయాలు చదువులు ఉద్యోగాలు ఫలిస్తాయి. విదేశాలలో చదువుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలితాలు. స్టేషనరీ వ్యాపారస్తులకు అలంకరణ సామాగ్రి వికరేతలకు నిర్మాణ సంబంధమైన వస్తు సామాగ్రి వ్యాపారస్తులకు హాస్టల్స్, హోటల్స్ వ్యాపారాల వారికి మాంసం వ్యాపారాల వారికి అనుకూలమైన ఫలితాలు గోచరిస్తున్నాయి. విద్యాసంబంధమైన సంస్థలు నడిపే వారికి కూడా అనుకూలంగానే ఉంటుంది. వైద్యులకు ఖ్యాతి ధనం రెండు సూచిస్తున్నాయి. వంశపార్యపర్యంగా వస్తున్న కొన్ని ఆచార వ్యవహారాలను సక్రమంగా నిర్వహించలేక మాట పడతారు. యాంకరింగ్, సంగీత సాహిత్య అది విషయాలలో మంచి పురోగతి ఉంటుంది. ఫాస్ట్‌ఫుడ్స్, స్వీట్ షాపులు మొదలైనవి రాణిస్తాయి. పాత వాహనాలను అమ్మివేసి కొత్త వాహనాలను కొనుగోలు చేయాలన్న ఆలోచనలు నెరవేరుతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు అంతంతమాత్రంగా ఉంటాయి. చేపట్టిన నూతన వ్యాపార వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. ఆధ్యాత్మిక ప్రసంగాలు ఆధ్యాత్మిక గ్రంధాలు మిమ్మల్ని ఆకర్షిస్తాయి. దీర్ఘకాలికమైన అనారోగ్య బాధలు దాదాపుగా సమసి పోతాయి. ప్రభుత్వపరంగా ప్రైవేటుపరంగా వర్క్ ఆర్డర్లు సంపాదించగలుగుతారు. పాత స్నేహితులు కొత్త స్నేహాలు కలిసి మానసిక ఉత్సాహానికి కారణం అవుతాయి.

ఈ సంవత్సరం ఈ రాశి స్త్రీలకు అనుకూల ఫలితాలు ఎక్కువగా ఆచరణలోకి వస్తాయి. స్వయం సంపాదన ఏర్పడుతుంది. ఆర్థికంగా నిలదొక్కుకుంటారు. సంతానికి సంబంధించిన సమస్యలు పరిష్కరించడానికి ఇబ్బందిపడతారు. వాళ్ళ భవిష్యత్తును సరిదిద్దడానికి ఎక్కువగా సమయాన్ని ధనాన్ని వెచ్చిస్తారు. మారుతున్న సామాజిక పరిస్థితులకు అనుగుణంగా మీ మనస్తత్వాన్ని మార్చుకుంటారు. వింత వింత పోకడలతో పోతున్న సమాజాన్ని చాలా దగ్గరగా గమనించి అవసరమైన మార్పులు చేసుకుంటారు.


Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
ఆకర్షించే సంప్రదాయ మరియు అధునాతన వెండి వస్తువులను
మార్కెట్‌లోనే అతి తక్కువ
ధరలో అందిస్తున్నాం!
99%
వెండి వస్తువులకు తరుగు లేదు!
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
నూజివీడు పేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16
హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2025-2026 లో సింహరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 11 | రాజ - 03 | అవ - 06 |

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు, ఉత్తర 1వ పాదము యందు పుట్టిన వారు
"మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు సింహరాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

**సింహరాశి వారికి ఈ సంవత్సరం ఎక్కువగా అనుకూల ఫలితాలే సూచిస్తున్నాయి. ఈ సంవత్సరం దశమ లాభ స్థానాలలో గురువు, అష్టమ స్థానాలలో శని, అష్టమ, సప్తమ స్థానాలలో రాహువు, లగ్నం ద్వితీయ స్థానాలలో కేతువు, రవి చంద్ర గ్రహాలు, గురు శుక్ర మౌఢ్యమీలు ప్రధానమైన ఫలితాలను నిర్దేశిస్తున్నాయి. ఈ రాశి వారికి అష్టమ శని ప్రారంభమైంది. ఆరోగ్యరీత్యా ఆదాయ రీత్యా నిలకడ లోపిస్తుంది. వృత్తిరీత్యా ప్రతికూల ప్రభావం ఉంటుంది. ఒకటికి రెండు సార్లు ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోండి. వ్యక్తిగత జాతకంలో గురుగ్రహ స్థానాన్ని, శని గ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని గురువు, శని గ్రహములకు శాంతి జరిపించుకున్న యెడల ఈ సంవత్సరం ప్రయోజనకరమైన అంశాలు ఏర్పడతాయి. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం శ్రీ గౌరీ పాశుపత హెూమం జరిపించండి. మెడలో లేదా చేతికి రాహు కేతువు కంకణం ధరించండి. అనుకూల ఫలితాలు ఎక్కువగా అందుకోగలరు.** స్వయంకృతాపరాదాలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండండి. కుటుంబంలో, కార్యాలయంలో అలజడి కలిగిన వాతావరణ నెలకుంటుంది. వృత్తి, ఉద్యోగాలపరంగా నూతన అవకాశాలు కలిసి వస్తాయి. చదువుకున్న విద్యకు ప్రతిఫలంగా మంచి ఉద్యోగం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగంలో సాహిత్య సంగీత కళారంగాల్లో మంచి పేరు ప్రఖ్యాతలు వస్తాయి. వ్యాపారంలో నూతన విధానాలు కలిసి వస్తాయి. రాజకీయపరమైన ఆలోచనలు విధానాలు అంచనాలు నిజమవుతాయి. ప్రజాభిమానం సంపాదించగలుగుతారు. సమాజంలో గౌరవం పెరుగుతుంది. జీవితాంతం గుర్తు ఉండే కొన్ని మంచి సంఘటనలు జరుగుతాయి. ఆర్థికపరమైన ఒడిదుడుకులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించగలుగుతారు. విద్యా సంబంధమైన ఆలోచనలు దూరప్రాంతాలలో విద్యను అభ్యసించాలన్న కోరికలు ఫలిస్తాయి. విదేశాలలో ఉన్న వారికి శాశ్వత నివాసం అనుమతి పత్రాలు లభిస్తాయి. పెళ్లిళ్ల శుభకార్యాలు కష్టం మీద అనుకూలిస్తాయి కోర్టు వ్యవహారాలలో అనుకూలమైన తీర్పులు వస్తాయి. రాజకీయ పలుకుబడి వల్ల ప్రభుత్వ సంబంధమైనటువంటి కాంట్రాక్టులు ఇతర అధికార పత్రాలు చేతికి అందుతాయి. స్వయంకృతాపరాదాలు దొరలకుండా కలిసి వచ్చే మంచి కాలాన్ని సద్వినియోగం చేసుకోండి. చెప్పదగిన సూచన విద్యాసంబంధమైన విషయాలలో ఉన్న ప్రతిస్తంభన తొలగిపోతుంది. నూతన కోర్సులను అభ్యసించడానికి అనుమతులు లభిస్తాయి. ఎగుమతి దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి. లైసెన్సులు లీజులు పొడిగించబడతాయి. ఆప్షన్ వ్యవహారాలలో కూడా మీదే పైచే అవుతుంది. పోటీ పరీక్షల్లో సానుకూలమైన ఫలితాలను సాధిస్తారు. సహెూదర సహెూదరీ వర్గంలోని ఒకరికి రహస్యంగా ఆర్థిక సహాయం చేస్తారు. సంవత్సర ద్వితీయార్థంలో శుభకార్య విషయంలో మీ ప్రయత్నం లేకుండానే ఆకస్మికంగా శుభకార్యాలు కుదురుతాయి. సమాజ సేవ చేస్తారు.

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం బాగుంటుంది. వ్యాపారంలో రొటేషన్స్ లాభాలు బాగుంటాయి. టీమ్ స్పిరిట్‌తో చేసే కార్యక్రమాలు, వ్యాపారాలు లాభిస్తాయి. జీవితభాగస్వామి సహాయ సహకారాలు కొన్ని విషయాలల్లో లభిస్తాయి. ముఖ్యంగా ఆర్థిక పురోగతికి ఉపయోగపడుతాయి. విద్యా సంబంధమైన విషయాలు పురోగమనంలో ఉంటాయి. ఉద్యోగ సంబంధమైన పోటీ పరీక్షలు కఠినమైన సవాళ్ళుగా నిలుస్తాయి.





మరింత అందంగా మెరిసే
స్వచ్ఛమైన వజ్రాభరణాలు !

ఇండియాలోనే అతి
తక్కువ ధరకు అందిస్తున్నాం.
మా ధరలను పోల్చి చూడండి.

లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్ళూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2025-2026 లో కన్యారాశి ఫలితములు

| ఆదాయం - 14 | వ్యయం - 02 | రాజ - 06 | అవ - 06 |
|---|---|---|---|

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు, చిత్త 1,2 పాదముల యందు పుట్టినవారు "టో, పా, పి, పూ, షం, ణా, ఠా, పే, పో" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు కన్యారాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

**కన్యారాశి వారికి ఈ సంవత్సరం ఎక్కువగా అనుకూల ఫలితాలు సూచిస్తున్నాయి. ఈ సంవత్సరం భాగ్య దశమ స్థానాలలో గురువు, సప్తమ స్థానాలలో శని, షష్టమ, సప్తమ స్థానాలలో రాహువు, లగ్న వ్యయ స్థానాలలో కేతువు, రవి చంద్ర గ్రహాలు, గురు శుక్ర మౌఢ్యములు ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. వ్యక్తిగత జాతకంలో గురుగ్రహ స్థానాన్ని, శని గ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని గురువు, శని గ్రహాలకు శాంతి జరిపించుకున్న యెడల ఈ సంవత్సరం ప్రయోజనకరమైన అంశాలు ఏర్పడతాయి. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం శ్రీ లక్ష్మీ నారాయణ పాశుపత హోమం జరిపించండి. మెడలో కాలభైరవ రూపు ధరించండి. అనుకూల ఫలితాలు ఎక్కువగా అందుకోగలరు.** ఈ సంవత్సరం నూతన కార్యక్రమాలు ప్రారంభించ గలుగుతారు. అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుంది. ఉద్యోగాలలో పురోగతిని, కుటుంబ అభివృద్ధిని ఆర్థికపరమైన సర్దుబాట్లు, ప్రజా సంబంధాలు, ఆరోగ్య పరిస్థితి, నూతన విషయ వ్యవహారాలు, విద్యాసంబంధమైన విషయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నూటికి 90 శాతం అనుకూలంగా ఉన్నాయి. రుణాలు తీరుస్తారు కొన్ని ముఖ్యమైన వ్యాపార వ్యవహారాలలో ధనాన్ని పెట్టుబడిగా పెడతారు. విద్యాసంబంధమైన విషయాలకు ధనం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన గృహం కొనుగోలు చేస్తారు స్థిరాస్తుల విక్రయానికి ఇష్టపడరు. విశేషంగా కృషిచేసి ప్రభుత్వ ఉద్యోగాన్ని సంపాదించగలుగుతారు. స్త్రీలతో విభేదాలు ఏర్పడవచ్చు. సంతాన విషయంలో ఏకపక్ష నిర్ణయాలను తీసుకుంటారు. కొద్దిపాటి పెట్టుబడులతో చేసే వ్యాపారాలు లాభిస్తాయి. గనులు ఇసుక వ్యాపారం లాభిస్తుంది. ఫర్నిచర్ వ్యాపారం వస్త్ర వ్యాపారం ఫాస్ట్ ఫుడ్ బేకరీ హోటల్స్ మొదలైన మధ్యస్థంగా ఉంటాయి. సభలు సమావేశాలు నిర్వహించడం నిపుణులకు మంచి పేరు ప్రఖ్యాతులు లభిస్తాయి. రాజకీయ పరపతి పెంచుకోగలుగుతారు. కొంతమంది రాజకీయ నాయకులకు మీరు ఆంతర అంగీకులుగా మారుతారు. విద్యా సంబంధమైన విషయాలలో అఖండ కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. జీవితాశయము నెరవేరుతుంది. పోటీ పరీక్షల్లో నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు పాటించండి. ప్రతి విషయాన్ని ప్రశాంతంగా ఆలోచన చేసి పరిష్కార మార్గాలు కనుగొంటారు. ఇతరులు చెప్పిన విషయాలు వినిపించుకోని వ్యక్తులు తాము పట్టుకున్నకుందేలుకి మూడే కాళ్ళని వాదించే వ్యక్తులు ఇబ్బందికరంగా మారి వాళ్ళ జీవితాలను పాడు చేసుకుంటారు. ఇంట్లో అప్రశాంతమైన వాతావరణానికి కారణం అవుతారు. బంగారం వెండి విలువైన డాక్యుమెంట్స్ భద్రత విషయంలో జాగ్రత్తలు వహించండి. అయిన వాళ్ళని బంధువులని మొహమాటంతో ప్రవర్తించవద్దు. రాయబారాలు మధ్యవర్తి పంచ నామాలు కోర్టు తీర్పులు అంతంతమాత్రంగా ఉంటాయి. అవగాహన లోపం వల్ల తక్కువ ఖరీదు చేసే స్థిరాస్తిని ఎక్కువ మొత్తం వెచ్చించి కొనుగోలు చేస్తారు.

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం ఎక్కువగా అనుకూలంగా ఫలితాలు గోచరిస్తున్నాయి. పోటీ పరీక్షలలో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తారు. సాధారణ విద్య సాంకేతిక విద్యలలో రాణిస్తారు. మెరిట్ మార్కులు వస్తాయి. సమాజం పోకడ, విమర్శలు పట్టించుకోకుండా మీ పని మీరు చేసుకుంటూపోతారు. మీ పేరు మీద చేసే వ్యాపారాలు కలిసి వస్తాయి. బంధువర్గంతోనూ ఇరుగుపొరుగువారితోనూ వివాదాలు ఏర్పడతాయి.


Lalithaa
డబ్బులెవరికీ ఊరికే రావు!
అధిక V.A.కు ఇక స్వస్తి పలకండి!
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16
హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2025-2026 లో తులారాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 11 | వ్యయం - 05 | రాజ - 02 | అవ - 02 |

చిత్త 3,4 పాదములు, స్వాతి 1,2,3,4 పాదములు, విశాఖ 1,2,3 పాదముల యందు పుట్టినవారు
"రా, రి, రూ, రే, రో, త, తి, తూ, తే" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు తులారాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

**తులారాశి ఈ సంవత్సరం అష్టమ భాగ్య స్థానాలలో గురువు, షష్టమ స్థానాలలో శని, షష్టమ పంచమ స్థానాలలో రాహువు, లాభ వ్యయ స్థానాలలో కేతువు, రవి చంద్ర గ్రహాలు, గురు శుక్ర మౌఢ్యములు ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. వ్యక్తిగత జాతకంలో గురుగ్రహ స్థానాన్ని, శని గ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని గురువు, శని శాంతి జరిపించుకున్న యెడల ఈ సంవత్సరం ప్రయోజనకరమైన అంశాలు ఏర్పడతాయి. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం చండి పాశుపత హోమం జరిపించండి. మెడలో లేదా చేతికి మహా పాశుపత కంకణం ధరించండి. అనుకూల ఫలితాలు ఎక్కువగా అందుకోగలరు. ఈ సంవత్సరం ఆరోగ్య విషయంలో కచ్చితంగా జాగ్రత్త అవసరం నిర్లక్ష్యం పనికిరాదు. నష్టం కలిగించే వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. ఆలోచన విధానంలో మార్పులు కలుగుతాయి.** జీవితాశయం నెరవేర్చుకుంటారు. శుభకార్యాలు పెళ్లి మనోవాంఛ అధికారము వృత్తి స్థిరత్వం కొనుగోళ్లు రుణాలు తీర్చడం వంటి ముఖ్యమైన విషయాలు మీకు లభిస్తాయి. అనుకూలిస్తాయి. అనుకోకుండా స్వల్ప అనారోగ్యపరమైన సమస్యలు ఏర్పడవచ్చు జాగ్రత్త అవసరం. కళా సాంస్కృతిక ఉద్యోగ రంగాలలో పోటీ ఎదురవుతుంది. మీ పేరు గొప్పగా ఉంచి మీ వాళ్లకు పదవి ప్రాప్తి కల్పిస్తారు. రాజకీయ ఉద్యోగ వ్యాపార పరంగా భగవంతుని అనుగ్రహానికి ఇబ్బంది లేదు. సంతాన పురోగతి చాలా సంబరం కలిగిస్తుంది. లిఖితపూర్వకమైనటువంటి అంశాలలో మీకు మేలు కలుగుతుంది. సంగీత సాహిత్య రంగాలలో ఉన్న వారికి ప్రతిభావంతులకు మంచి అవకాశాలు లభిస్తాయి. ధనాదాయం పెరుగుతుంది. క్రీడారంగంలో ఉన్నవారికి మంచి అవకాశాలు లభిస్తాయి మెడల్స్‌ని అందుకుంటారు. నిరుద్యోగులైన విద్యావంతులకు అవకాశాలు కొంత ఆలస్యంగా కలిసి వస్తాయి. వారసత్వంగా రావలసిన ఆస్తుల విషయంలో చికాకులు ఏర్పడతాయి. సామాజిక సేవా కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు యూనియన్ సంబంధించిన కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. కోర్టు సంబంధమైన వ్యవహారాలు తీర్పులు అనుకూలంగా వచ్చిన దానివల్ల ఇప్పటికిప్పుడు ప్రయోజనం ఏమి ఉండదు. చదువులో మీ ఊహలకు, అంచనాలకు తగినంత శాతం రాదు. మొత్తం మీద మంచి స్థానంలో అయితే నిలబడతారు. అనుకున్న కళాశాలలో సీటును దక్కించు కోగలుగుతారు. ప్రజా సంబంధ బాంధవ్యాలతో కూడుకున్న వ్యాపారాలకు ఆదాయం రొటేషన్ ల రూపంలో ఉంటుంది. రుణాలకు సంబంధించిన అంశాలలో అతి కష్టం మీద మేలు కలుగుతుంది.

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం చెప్పదగిన స్థాయిలో ఇబ్బందులు బహిర్గతంగా లేకపోయినా మానసిక ప్రశాంతి ఉండదు. ఎప్పుడూ ఏదో విషయమై నసపెట్టే మనుషుల వల్ల ఇబ్బంది కలుగుతుంది. బాధ్యతల్ని వదలించుకొని వెళ్ళాలన్న ప్రయత్నాలు ఆలోచనలుగానే మిగిలిపోతాయి. ఆర్థిక స్థితి, ఉద్యోగం, సమాజంలో ప్రతిష్ఠ, విద్య బాగానే ఉంటాయి. మీ పేరు మీద పెట్టబడే వ్యాపార సంస్థలు బాగానే పుంజు కుంటాయి. ఆర్థిక పరిస్థితి కూడా మీకు అనుకూలంగా వుంటుంది. మీకు తెలియకుండా మొదటిసారిగా శత్రువర్గం ఏర్పడుతుంది. బంధువులతో మీకు కొన్ని విభేదాలు ఏర్పడతాయి.


Lalithaa
11 నెలల నగలు పథకం
FREE & FLEXI
బంగారం ధర పెరిగినా, తగ్గినా మీకే లాభం
100% తరుగు లేదు
అన్ని బంగారు నగలకు వర్తిస్తుంది
లలితా జ్యూవెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16
హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2025-2026 లో వృశ్చికరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 2 | వ్యయం - 14 | రాజ - 05 | అవ - 02 |

విశాఖ 4వ పాదము, అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదముల యందు పుట్టినవారు
"తో, నా, నీ, నూ, నే, నో, య, యా, యూ" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు వృశ్చికరాశికి చెందినవారు

## 2025-2026 సంవత్సర ఫలితములు

**వృశ్చికరాశి వారికి ఈ సంవత్సరం సప్తమ అష్టమ స్థానాలలో గురువు, పంచమ స్థానాలలో శని, చతుర్థ, పంచమ స్థానాలలో రాహువు, లాభ దశమ స్థానాలలో కేతువు, రవి చంద్ర గ్రహాలు, గురు శుక్ర మౌఢ్యములు ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. వ్యక్తిగత జాతకంలో గురుగ్రహ స్థానాన్ని, శని గ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని గురువు, శని గ్రహములకు శాంతి జరిపించుకున్న యెడల ఈ సంవత్సరం ప్రయోజనకరమైన అంశాలు ఏర్పడతాయి. శ్రీ లక్ష్మీనారాయణ పాశుపత హోమం జరిపించండి. మెడలో లేదా చేతికి కుబేర కంకణం ధరించండి. వృశ్చికరాశి వారికి** ఈ సంవత్సరం ఆర్థికంగా బాగుంది. సంతకానికి మాటకి విలువ పెరుగుతుంది. సంతానం లేని వారికి సంతాన ప్రాప్తి అనవసరమైన వ్యక్తులకు అధికంగా విరాళాలను ఇస్తారు లేక వాళ్ళ ఉన్నతి కొరకు ఖర్చు పెడతారు. కుటుంబ ప్రతిష్ట నిలబెట్టిన మీ పట్ల అందరికీ గౌరవం ఉంటుంది. దూరప్రాంత ప్రయాణాలు అధికమవుతాయి. దూరప్రాంత వ్యాపార వ్యవహారాలు లాభిస్తాయి. ఎకౌంట్స్ తేడాలు రావడం గ్రహించి మౌనంగా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటారు. మీ ప్రమేయం లేకుండా కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు జరిగిపోతాయి. వాటికి మీరు ఆమోదం ముద్ర వేయక తప్పదు. ఈ సంవత్సరం వ్యక్తిగత ప్రాధాన్యత పెరుగుతుంది. ముఖ్యమైన బాధ్యతలు సమస్యలు, సమర్థవంతంగా పరిష్కరిస్తారు. ఆర్థికపరమైన, భూమి సంబంధమైన విషయాలలో, మధ్యవర్తిత్వం తప్పకపోవచ్చు. మీ అభీష్టానికి వ్యతిరేకంగా కొన్ని పనులు చేయవలసి వస్తుంది. ఇతరులకు సంబంధించి డాక్యుమెంట్స్ మీరు భద్రత పరచవలసి వస్తుంది. లాభించే అంశాలు కూడా వాటిలో వాటితో పాటే కలిసి వస్తాయి. నూతన బాధ్యతలు సక్రమంగా నిర్వహించడానికి పాత సమస్యల్ని పరిష్కరించవలసిన అవసరం శ్రమ మీపై పడుతుంది. వ్యాపారాలలో లాభాలు పెరుగుతాయి. సామాజికంగా సామూహికంగా జరిగే కొన్ని మార్పులు మీపై పరోక్ష ప్రభావాన్ని చూపిస్తాయి. ఇతరులు తప్పిదాలకు మీరు జవాబుదారీ కావలసి వస్తుంది. సమస్యల్ని పరిష్కరించడంలో నేర్పు కలిగి ఉంటారు. నూతన వ్యక్తుల సహాయ సహకారాలతో అనేక సమస్యల్ని అధిగమించి లాభడగలుగుతారు. కాంట్రాక్టు లభిస్తాయి. శారీరిక శ్రమ ఎక్కువగా ఉంటుంది. ప్రజా సంబంధాలు మెరుగుపడతాయి. కీర్తి ప్రతిష్టలు పెంచుకోవడానికి కొన్ని త్యాగాలు చేస్తారు. మీడియా ప్రసార సాధనాల వలన ఇబ్బందులు రావచ్చు. మీ ధైర్యం కొండంత అండ అని రుజువు అవుతుంది. కోర్టుపరమైన చిక్కులు విడిపోతాయి వ్యవహార జ్ఞానం లేని వాళ్ళతో ఇబ్బందులు వస్తాయి. సంతానపరంగా బాగుంటుంది. మంచి లక్ష్యాలను వాళ్ళు సాధిస్తారు. కుటుంబమునకు కీర్తి తెస్తారు. లిఖితపూర్వక అంశాలు పత్రాలు డాక్యుమెంట్స్ మొదలైన పాతవి కొత్తవి సాంకేతిక పరమైన చిక్కులకు కారణమవుతాయి. అతి నమ్మకం నిర్లక్ష్యం వల్ల కీడు జరుగుతుంది.

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం ఆర్థికంగా కొంత సాహసవంతమైన నిర్ల యాలు తీసుకోవాల్సి వస్తుంది. విదేశాలకు సంబంధించిన విషయాలు మీకు అనుకూలంగా ఉంటాయి. ఉద్యోగలకు, ప్రమోషన్లు, బదిలీలు సంభవిస్తాయి. నిరుద్యోగులు ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యారంగంలో రాణింపుకు మీకు ఎటువంటి ఇబ్బంది కలగదు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు. కళారంగంలోనూ, క్రీడారంగంలో అభివృద్ధి సాధిస్తారు. కొంతకాలానికి మానసికస్థతి, ఆర్థికపరిస్థితి కొంత మెరుగుపడుతుంది.





# మీ సంతోషమే నా సంతోషం!

కష్టమర్లు చెల్లించే నగదుకు గరిష్ట గ్రాముల బంగారం అందించాలన్నదే నా ఉద్దేశం.
ఎలాంటి దాపరికం లేకుండా.. పారదర్శకంగా విక్రయాలు నిర్వహిస్తున్నాం.
లలితా జ్యువెల్లరిలో మీరు తప్పకుండా ఆదా చేయగలరు!

## లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్

# 2025-2026 లో ధనుస్సురాశి ఫలితములు

| ఆదాయం - 5 | వ్యయం - 05 | రాజ - 01 | అవ - 05 |
|---|---|---|---|

మూల 1,2,3,4 పాదములు, పూర్వాషాఢ 1,2,3,4 పాదములు, ఉత్తరాషాఢ 1వ పాదముల యందు పుట్టినవారు "యే, యో, భా, భీ, భూ, ధా, ఫ, ఢ, భే" అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు ధనుస్సురాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

**ధనుస్సురాశి వారికి ఈ సంవత్సరం చతుర్థ స్థానాలలో శని, షష్ఠమ, సప్తమ స్థానాలలో గురువు, చతుర్థ, తృతీయ స్థానాలలో రాహువు, దశమ భాగ్య స్థానాలలో కేతువు, రవి చంద్ర గ్రహాలు, గురు శుక్ర మౌఢ్యమి ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. వ్యక్తిగత జాతకంలో గురుగ్రహ స్థానాన్ని, శని గ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని గురువు, శని గ్రహాలకు శాంతి జరిపించుకున్న యెడల ఈ సంవత్సరం ప్రయోజనకరమైన అంశాలు ఏర్పడతాయి. అర్థ అష్టమ శని ప్రారంభం. ఆరోగ్య విషయంలో ఉద్యోగ విషయంలో జాగ్రత్తలు అవసరం. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం హనుమత్ పాశుపత హెూమం జరిపించండి. మెడలో లేదా చేతికి పాశుపత కంకణం ధరించండి. అనుకూల ఫలితాలు ఎక్కువగా అందుకోగలరు.** ఈ రాశి వారికి ఈ సంవత్సరం మిశ్రమ ఫలితాలు సూచిస్తున్నాయి. మంచి మాట తీరును కనబరుస్తారు. మాటల చాతుర్యంతో అందరినీ ఆకట్టుకుంటారు. నలుగురితో నారాయణ, పదిమందితో గోవింద అన్న విధంగా మీ ప్రవర్తన, నడవడిక ఉంటాయి. పిల్లల పేరు మీద ధనం దాచగలరు. వాహన అమ్మకాలు కొనుగోలు జరుగుతాయి. కోర్టుకు సంబంధిత విషయాలు అనుకూల ఫలితాలు ఆలస్యం అవుతాయి. కొత్త వ్యాపార ఆలోచనలు కలసి వస్తాయి. కొత్త వ్యాపారం ప్రారంభించడానికి గాను కావలసిన వనరులను సమకూర్చుకునే ప్రయత్నాలు ప్రారంభిస్తారు. ఖచ్చితమైన ప్రణాళికలను రూపొందించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. మనోనిబ్బరంతో ముందడుగు వేసి ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. గృహం, స్థలం, పొలం కొనుగోలు ప్రయత్నాలు, ఆలోచనలు సాగిస్తారు. కోపతాపాలకు దూరంగా ఉండండి. సంగీత, సాహిత్యాల పట్ల ఆసక్తి కనబరుస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు పట్ల ఆసక్తి కనబరుస్తారు. ఋణాలు ఇవ్వడం, ఋణాలు తీసుకోవడం రెండూ కలిసి రావు. శుభకార్యాలు, శుభకార్య సంబంధిత ప్రసంగాలు ఫలవంతంగా సాగుతాయి. సహెూదర సహెూదరీతో మాట్లాడేటప్పుడు జాగ్రత్త అవసరం. వాళ్ళకి కావలసిన వనరులు మీరు ఏర్పాటు చెయ్యలేరు. ఆరంభ శూరత్వంతో మీ సన్నిహిత వర్గం నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం మీ మనసుకు కష్టం కలిగిస్తుంది. గత స్మృతులను గుర్తుకు తెప్పించే సంఘటనలు జరుగుతాయి. రాజకీయ రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. మీ అనుచర వర్గాని నిలబెట్టుకోగలరు, వారికీ మీ అండదండ ఇవ్వగలరు. రాజకీయ పైరవీలు లభిస్తాయి. పోటీ తత్వాన్ని కలిగి ఉంటారు. ఎంతగానో శ్రేమించి ఉన్నత పదవిని దక్కించుకుంటారు. మీకు వ్యతిరేకంగా పని చేసే వారిని గుర్తిస్తారు. కొత్త కళాశాల పట్ల ఆకర్షణ కలిగి ఉంటారు. నూతన విద్యా అవకాశాలు అందుకుంటారు. పోటీ పరీక్షలో కాస్త ముందు వెనక అయినప్పటికీ మరో ప్రయత్నంలో విజయం అందుకుంటారు. విదేశీ విద్య అందని ద్రాక్షగా మారుతుంది. ఇంట్లో వాళ్ళ వత్తిడితో ఇక్కడే దూరంగా వెళ్లి చదువుకుంటారు.

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం మీకు అదృష్టం కలిసి వచ్చి ధనానికి ఇబ్బంది పడరు. మీరు శక్తికి మించిన కార్యక్రమాలు కొన్ని నిర్వహించవలసి ఉంటుంది. ఋణాలకు సంబంధించిన విషయాలు పరిష్కరిస్తారు. బంధువుల వల్ల, స్నేహితుల వల్ల కొన్ని సహాయ సహకారాలు లభిస్తాయి. సాంకేతిక విద్య రంగంలో, సాహిత్య రంగంలో రాణిస్తారు. క్రీడలతో అద్భుత ప్రతిభ కనబరచి పోటీలలో విజయం సాధిస్తారు.


Magic
OLD GOLD
Exchange
Lalithaa
నగల బుకింగ్ పథకం
ఖర్చు లేకుండా,
పాత నగల అదే బరువుకు కొత్త నగ!
100% తరుగు లేదు
5 to 11 month scheme
లలితా జ్యూవెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16
హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2025-2026 లో మకరరాశి ఫలితములు

| ఆదాయం - 8 | వ్యయం - 14 | రాజ - 04 | అవ - 05 |
|---|---|---|---|

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు, ధనిష్ఠ 1,2 పాదముల యందు పుట్టినవారు "భో, జా, జీ, జూ, జే, ఖా, గా, గీ" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మకరరాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

మకర రాశిలో జన్మించిన వారికి **ఈ సంవత్సరం తృతీయ స్థానాలలో శని, తృతీయ, ద్వితీయ స్థానాలలో రాహువు, పంచమ, షష్టమ స్థానాలలో గురువు, భాగ్య అష్టమ స్థానాలలో కేతువు, రవి చంద్ర గ్రహాలు, గురు శుక్ర మౌఢ్యములు ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. వ్యక్తిగత జాతకంలో గురుగ్రహ స్థానాన్ని, శని గ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని గురువు, శని గ్రహాలకు శాంతి జరిపించుకున్న యెడల ఈ సంవత్సరం ప్రయోజనకరమైన అంశాలు ఏర్పడతాయి. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం శ్రీ గౌరీ పాశుపత హోమం జరిపించండి. మెడలో లేదా చేతికి కుబేర కంకణం ధరించండి. అనుకూల ఫలితాలు ఎక్కువగా అందుకోగలరు.** ఆదాయపరంగా పురోగతి కలుగుతుంది. ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి. ఈ సంవత్సరం మకర రాశి వారికి ఆర్థికంగా బాగుంది, వాహనసౌఖ్యం కలుగుతుంది. ఎంతగానో శ్రమించి మంచి ఫలితాలను అందుకుంటారు. పోటీ పరీక్షల్లో ఒత్తిడికి గురైనప్పటికి మంచి ఫలితాలను అందుకో గలుగుతారు. మీరు కోరుకున్న మంచి కళాశాలలో యూనివర్సిటీలో సీటుని సాధిస్తారు. కొంతమంది ద్వారా రికమండేషన్ సిఫార్సులు చేయించుకుని మీరు కోరుకుంటున్న గ్రూప్ ని ఎంపిక చేసుకుంటారు. గవర్నమెంట్ ఉద్యోగాల కోసం రాసి పరీక్షల్లో రాణిస్తారు. గ్రూప్ సర్వీసులు రైల్వే పరీక్షలు ఐఏఎఫ్ iaf , navy పరీక్షల్లో రాణిస్తారు. దేశభక్తి పెరుగుతుంది. సైనిక దళాలలో చేరాలని ఆలోచనలు కలిగి ఉంటారు. జీవితంలో ఎన్నో సాధించాలి అన్న ధైర్యాన్ని సంకల్పాన్ని కలిగి ఉంటారు. గతాన్ని గుర్తు చేసుకోకుండా భవిష్యత్తుని నిర్ణయించలేము అలా అని గతాన్ని తలుచుకొని బాధపడడం ద్వారా ఏ ప్రయోజనాలు దక్కవు. సమయానికి అనుకూలంగా మంచి నిర్ణయాలను తీసుకోగలుగుతారు కానీ వాటిని ప్రవేశపెట్టడంలో ఆటంకాలు ఏర్పడతాయి ఆలస్యం అవుతుంది. జీవిత భాగస్వామి సలహాలతో సూచనలతో కొన్ని కొత్త కార్యక్రమాలను ప్రారంభించగలుగుతారు క్రితం తీసుకున్న రుణాన్ని చెల్లించడానికి ఎంతగానో శ్రమించి మొత్తం మీద ఒక కొలిక్కి తీసుకు రాగలుగుతారు అంటే పూర్తిగా చెల్లించలేరు కానీ నెలవారీ కట్టవలసిన బాకీలు దానికి సంబంధించిన ధనాన్ని ఎప్పటికప్పుడు నిలువ చేయ గలుగుతారు. సంతానానికి సంబంధించిన అంశాలలో పురోగతి నెమ్మదిగా ఉన్నప్పటికీ ప్రయోజనాలకు వచ్చిన నష్టం ఏమీ లేదు వారు ఎప్పటికప్పుడు వాళ్ల జీవితంలో ఎన్నో మార్పులు తీసుకురావడం ఎంతగానో కష్టపడడం, మంచి ఫలితాలు అందుకోవటం జరుగుతుంది. మీరు స్వయంగా వారికి ఏమి సహాయం చేయలేకపోతున్నాను అన్న చింత పెరుగుతుంది.

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం ఆదాయ వ్యవహారాల విషయంలో మీరు కొంత జాగ్రత్త వహించుట మంచిది. బంధువుల, ప్రముఖుల ఆశీర్వాదం వల్ల కొన్ని కొత్త కార్యక్రమాలు మీ ఆధ్వర్యంలో నడుస్తాయి. విదేశీ వ్యవహారాలు విదేశీ విద్యలు, మీకు అనుకూలంగా ఉండి కొంత ఊరట కల్గిస్తాయి. విద్యా రంగములో కొంత అభివృద్ధి కనబరుచుతారు. భూమి, వాహనాలు, ఇళ్ళు, కొనుగోలు చేస్తారు. ఆభరణాల మీద ఆసక్తి తగ్గుతుంది. క్రీడలు, సాహిత్యరంగం, కళారంగంలో ప్రతిభ కనబరచి ముందడుగులో ఉంటారు. వివాదాలకు దూరంగా చేతనైనంత వరకు కుటుంబాన్ని నడిపిస్తారు.




మీరే నా దేవుడు

వినియోగదారులైన మీ రూపంలో
నేను దేవుని చూస్తున్నా!

లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్

విజయవాడ: 0866-2481133 వైజాగ్: 0891-6600001 గోపాలపట్నం: 0891-2515550 విజయనగరం: 0892-2256123
అనకాపల్లి: 0892-4226678 గాజువాక: 0891-2534789 శ్రీకాకుళం: 08942-227799 కాకినాడ: 0884-2373777
భీమవరం: 08816-221799 అమలాపురం: 08856-297304 రాజమహేంద్రవరం: 0883-2020300
గుంటూరు: 0863-2332123 ఒంగోలు: 08592-224405 నరసారావుపేట: 08647-221123
అనంతపురం: 08554-220346 కర్నూలు: 08518-224474 కడప: 8925848142
సూళ్లూరుపేట: 0862-3243244 గూడూరు: 0862-4229699 నెల్లూరు: 0861-2314233
చిత్తూరు: 08856-297304 తిరుపతి: 0877-6660505 తుని: 89259 90415 / 16

హైదరాబాద్: సోమాజిగూడ- 040-6748 6677 దిల్‌సుఖ్‌నగర్- 040-29334505 కూకట్‌పల్లి- 040-2384 2277
చందానగర్- 040-2934350 సుచిత్రా సర్కిల్- 040-2703 5555 నిజామాబాద్: 08462-233555 వరంగల్: 89258 48144
ఖమ్మం: 89259 90411 / 12 మిర్యాలగూడ: 89259 90413 / 14 సికింద్రాబాద్



# 2025-2026 లో కుంభరాశి ఫలితములు

| ఆదాయం - 8 | వ్యయం - 14 | రాజ - 07 | అవ - 05 |
|---|---|---|---|

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు (భో, జా, జి) శ్రవణం 1,2,3,4 పాదములు (జూ, జె, జో, ఖ) ధనిష్ఠ 1,2 పాదములు (గా, గి) అను అక్షరములు తమ పేరునకు మొదటగలవారు కుంభరాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

**కుంభరాశి వారికి ఈ సంవత్సరం ద్వితీయ స్థానాలలో శని, లగ్నం, ద్వితీయ స్థానాలలో రాహువు, చతుర్థ పంచమ స్థానాలలో గురువు ,అష్టమ, సప్తమ స్థానాలలో కేతువు, రవి చంద్ర గ్రహాలు, గురు శుక్ర మౌఢ్యములు ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. వ్యక్తిగత జాతకంలో గురుగ్రహ స్థానాన్ని, శని గ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని గురువు, శని గ్రహాలు శాంతి జరిపించుకున్న యెడల ఈ సంవత్సరం ప్రయోజనకరమైన అంశాలు ఏర్పడతాయి. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం విజయ లక్ష్మి పాశుపత హెూమం జరిపించండి. మెడలో లేదా చేతికి సుబ్రహ్మణ్య కంకణం ధరించండి.** గతంలో తీసుకున్న నిర్ణయాల కారణంగా ఇప్పుడు కొన్ని సమస్యల్లో ఇరుకున్నామన్న ఆలోచనలు కలిగి ఉంటారు. వాటిల్లో నుండి బయటికి రావటానికి తీసుకునే నిర్ణయాలు చేసే ప్రయత్నాలు అనుకూల ఫలితాలను ఇస్తాయి. ఇవి రుణ బాధలు కావచ్చు కోర్టు వ్యవహారాలు కావచ్చు భూ సంబంధమైన వివాదాలు వీటిల్లో పెద్దవాళ్ల పర్యవేక్షణలో తీసుకొని నిర్ణయాల వలన మంచి ఫలితాలను అందుకుంటారు. పోటీ పరీక్షల్లో అనుకూలమైన మార్పులు ఏర్పడతాయి. మొదట చదువుకోవాలనుకున్న సబ్జెక్టు ఒకటి ఒక ప్రదేశంలో కానీ పరిస్థితులు రీత్యా మార్పులు ఏర్పడడం కారణంగా మరొక ప్రదేశంలో మరొక విద్యను అభ్యసించే అవకాశాన్ని లభిస్తుంది. అవి కూడా మంచి ప్రదేశమే మంచి సబ్జెక్టు కావడం మానసిక సంతోషానికి ధైర్యానికి కారణమవుతుంది. ఉద్యోగరీత్యా బదిలీ కోసం చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. ఉన్న ఉద్యోగంలో నుండి కంపెనీలో నుండి ఇంకొక కంపెనీలో మారటానికి చేసే ప్రయత్నాలలో ఆటంకాలు ఏర్పడతాయి. మధ్యలో రెండు నెలలు ఖాళీగా ఉండే విధంగా ఉంది. రాజకీయాల్లో ఉన్నవారికి కాలం కలిసి వస్తుంది. రాజకీయ పైరవీలు లాగిస్తాయి. మీ శత్రువులు మీరు పన్నే పన్నాగాలు గ్రహించినప్పటికీ అవి నిరూపించలేక వెనక్కి తగ్గుతారు ఇది మీకు ఉపకరించే అంశంగా మారుతుంది. గృహ నిర్మాణ ఆలోచనలు అంతంతమాత్రంగా ఉంటాయి. సరైన ఆదాయం చేతిలో లేక ఈ రకమైన ఆలోచనలు ప్రస్తుతానికి పక్కన పెడతారు. పాత వాహనాన్ని అమ్మి వేసి కొత్త వాహనాన్ని కొనుగోలు చేయాలన్న ఆలోచనల్లో తరచూ మార్పులు ఏర్పడతాయి. ఒక నిర్ణయానికి అందరూ కలిసి రాలేక కాస్త ఆలస్యం అవుతుంది. సినిమా ఫీల్డ్‌లో ఉన్నవారికి చిన్న చిన్న అవకాశాలతో ప్రథమార్థం గడుస్తుంది. సంవత్సర ద్వితీయార్థంలో ఊహించని పెద్ద అవకాశాలను అందుకోగలుగుతారు. ఎంత కాలం నుండి మీరు ఎదురు చూస్తున్న ఒక మంచి అవకాశం ఏర్పడుతుంది. గవర్నమెంట్ ఉద్యోగం కోసం చేసే ప్రయత్నాలలో ఆటంకాలు ఏర్పడతాయి ద్వితీయ ప్రయత్నంలో అనుకూలిస్తాయి.

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సరం అధికార పరిధి సౌకర్యాలు మెరుగునిస్తాయి. కొంత మంది వ్యక్తులు మీకు అండగా నిలుస్తారు. ఆదాయం విషయంలో మీకు సరళమైన మార్గం దొరుకుతుంది. ఉదోగ్యం కోసం ఇంటర్వ్యూలకు వెళ్ళే వారి ఇంటర్వ్యూలు ఫలించి ఉదోగ్యం వచ్చే అవకాశం కన్పిస్తున్నది. ఆరోగ్యం కొరకు కొంత ధనం వెచ్చిస్తారు. వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సంతానం వల్ల మీ ఆరోగ్య పరిస్థితి కొంత మెరుగుపడుతుంది. కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా ఉంటాయి .



# 2025-2026 లో మీనరాశి ఫలితములు

| | | | |
|---|---|---|---|
| ఆదాయం - 5 | వ్యయం - 05 | రాజ - 03 | అవ - 01 |

పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు, రేవతి, 1,2,3,4 పాదముల యందు పుట్టిన వారు "ది,దు,శ్యం,ఝా,దా,దే,దో,చా,చి" అను అక్షరములు తమ పేరునకు మొదట గలవారు మీనరాశికి చెందినవారు.

## 2025-2026 సంవత్సర ఫలితములు

మీనరాశి వారికి **ఈ సంవత్సరం లగ్నంలో శని, లగ్న వ్యయ స్థానాలలో రాహువు, తృతీయ, చతుర్ధ స్థానాలలో గురువు, సప్తమ, షష్టమ స్థానాలలో కేతువు, రవి చంద్ర గ్రహాలు, గురు శుక్ర మౌఢ్యములు ప్రధానమైన ఫలితాలు నిర్దేశిస్తున్నాయి. వ్యక్తిగత జాతకంలో గురుగ్రహ స్థానాన్ని, శని గ్రహ స్థానాన్ని, పరిశీలించుకుని గురువు, శని గ్రహాలు శాంతి జరిపించుకున్న యెడల ఈ సంవత్సరం ప్రయోజనకరమైన అంశాలు ఏర్పడతాయి. ఈ రాశిలో జన్మించిన వారు ఈ సంవత్సరం మన్యు పాశుపత హెూమం జరిపించండి. మెడలో కాలభైరవ రూపు, ఇంద్రాణి రూపు ధరించండి. అనుకూల ఫలితాలు ఎక్కువగా అందుకోగలరు.** ఊహించని కొత్త అవకాశాలను అందుకుంటారు. మానసికంగా శారీరకంగా ధైర్యాన్ని సంపాదిస్తారు. ఎన్నో కొత్త పనులలో పోటాపోటీగా పాల్గొంటారు. మంచి అవకాశాలను అందుకుంటారు. టీం వర్క్‌తో చేసే పనులలో పురోగతి బాగుంటుంది. ఉద్యోగానికి కొంతకాలం సెలవులు పెట్టి రెస్ట్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. ఎంతో సమర్ధిస్తే గాని రుణాలకు సంబంధించిన నెలవారి చెల్లింపులు, చెల్లించ లేరు వాయిదాల మీద వాయిదాలు పడే అవకాశం ఉంటుంది. ఉన్నత విద్య వైద్య విద్య కోసం చేసే ప్రయత్నాలు అనుకూలంగా ఉంటాయి. కొంతకాలం ఏకాగ్రత లోపించినప్పటికీ చివరికి మాత్రం మంచి పోటీ తత్వాన్ని కలిగి ఉంటారు. విద్యల్లో రాణిస్తారు. విదేశీ అవకాశాలు విదేశీ ప్రయత్నాలు ద్వితీయ ప్రయత్నంలో అనుకూలిస్తాయి. కొత్తగా పెట్టే పెట్టుబడుల ద్వారా ప్రస్తుతానికి లాభాలు ఏమీ ఉండకపోవచ్చు కానీ భవిష్యత్తులో మంచి ఆదాయం చేతికి అందుతుంది. దూరపు దృష్టితో తీసుకునే నిర్ణయాలు బాగుంటాయి. పెళ్లి కాని వారికి పెళ్లి ప్రయత్నాలలో ఆటంకాలు తరచుగా ఏర్పడుతుంటాయి. కుటుంబ పరమైనటువంటి ఒత్తిడి బరువు బాధ్యతలు మరింతగా పెరుగుతాయి. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు అవసరం తరచూ చిన్న పెద్దా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. ఇది కేవలం మన నిర్లక్ష్యం కారణంగానే జరుగుతాయి. ఇది గ్రహించి మెలగండి. కీళ్ల నొప్పులు తొందరగా అలసిపోవడం కోపము పౌష్టికాహార లోపం ఏర్పడ వచ్చు. జాగ్రత్తల అవసరం. సంతానం విషయంలో శుభవార్తలను వింటారు. వాళ్ళ భవిష్యత్తు గురించి ధైర్యంగా ఉండగలుగుతారు. కొన్ని సందర్భాలలో చిన్న చిన్న గొడవలు జరిగినప్పటికీ పిల్లలు పడుతున్న వేదన ఒత్తిడి మీ దృష్టికి వస్తాయి. సేవింగ్స్ రూపంలో కొంత దానాన్ని దాచడం అసాధ్యంగా మారుతుంది.

ఈ రాశిలో జన్మించిన స్త్రీలకు ఈ సంవత్సర కాలం త్వరగా గడిచిపోయినట్లు తోస్తుంది. విద్యా సంబంధమైన విషయాలు, విదేశాలకు వెళ్ళే ప్రయత్నాలు ఆకస్మికంగా కలిసివస్తాయి. కలిసి వచ్చిన ప్రతి విషయానికి ఏదో ఒక సాంకేతిక పరమైన చిక్కులో ఇబ్బందులో ఉంటాయి. దీర్ఘకాలిక సమస్యలను అధిగమిస్తారు. పదవీప్రాప్తికి అవకాశం ఉంది. నమ్మక ద్రోహానికి గురిఅయ్యే అవకాశం ఉంది. చిన్న విషయానికి గొప్ప పోరాటం చేయవలసి రావడం విసుగు కలిగిస్తుంది. ఈ సమస్యలున్నవి నాకేనా ఇతరులకు కూడా ఉన్నాయా అనిపిస్తుంది. అసూయకు మందులేదని గ్రహిస్తారు. బహిరంగంగా అబద్ధాలు చెప్పి మీ ప్రయోజనాలు దెబ్బతీయాలనే ప్రయత్నాలు జరుగుతాయి. అయితే అవి ఫలించవు.

# ప్రయాణ సంబంధ విషయాలు

## అన్ని దిక్కులకు ఉత్తమ తిథులు

శుక్లపక్షమందు, బహుళ పక్షమందు విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, శుక్ల పక్ష త్రయోదశి మంచివి.

**మంచి నక్షత్రాలు:** అశ్వని, మృగశిర, పుష్యమి, హస్త, అనూరాధ, మూల, ధనిష్ట, శ్రవణం, రేవతి, **మధ్యమ నక్షత్రాలు:** రోహిణి, ఉత్తర, ఉత్తరాషాడ, ఉత్తరాభాద్ర, శతభిషం. మిగిలిన నక్షత్రాలు ప్రయాణానికి దోషం.

## ప్రయాణ విషయమై తిథి, నక్షత్ర, వారశూలలు కూడనివి

**1. తూర్పుకు:** 1,9 తిథులు: శని, సోమవారాలు: జ్యేష్ఠ, ధనిష్ఠ నక్షత్రాలు, తుల, కుంభ లగ్నాలు పనికిరావు.

**2. ఆగ్నేయం:** 3,11 తిథులు: గురు, శనివారాలు కూడదు: మకర లగ్నం పనికిరాదు.

**3. దక్షిణం:** 5,13 తిథులు: గురువారం; శ్రవణం, అశ్విని నక్షత్రాలు; మీన, వృశ్చిక లగ్నాలు పనికిరావు.

**4. నైరుతి:** 4,12 తిథులు: సోమ, శుక్రవారాలు; కర్కాటక లగ్నం కూడదు.

**5. పడమర:** 6,14 తిథులు: ఆది, శుక్రవారాలు; పుష్యమి, రోహిణి నక్షత్రాలు; ధనస్సు, సింహ లగ్నాలు మంచివి కావు.

**6. వాయవ్యం:** 7,15 తిథులు: ఆది, మంగళవారాలు: మేష లగ్నం పనికిరావు.

**7. ఉత్తరం:** 2, 10 తిథులు: మంగళ, బుధవారాలు: హస్త, పుబ్బ నక్షత్రాలు, వృషభ, కన్యా లగ్నాలు మంచివి కావు.

**8. ఈశాన్యం:** 8 తిథి; బుధవారం: మిథున లగ్నం పనికిరావు.

నవమీ ఆదివారం: ఏకాదశీ సోమవారం, పంచమీ మంగళవారం, తదియా బుధవారం, షష్టీ గురువారం, అష్టమీ శుక్రవారం, ద్వాదశీ శనివారం.. ఇవి దగ్ధయోగాలు కనుక ఆ రోజులలో ప్రయాణం చేయకూడదు. కష్టనష్టాలు, చిక్కులు కలుగుతాయి.

## ప్రయాణానికి చుక్కెదురు దోషం

చుక్కెదురు పోకూడదని శాస్త్ర వచనం. శుభ్ర నక్షత్రాన్నే చుక్క అని వాడుకలో పిలుస్తుంటారు. ఈ శుక్ర నక్షత్రం కొన్ని మాసాలు తూర్పు దిక్కుల్లో, మరికొన్ని మాసాలు పశ్చిమ దిశలో ఉంటుంది. పంచాంగాన్ని బట్టి చుక్కగల దిక్కు తెలుసుకొని చుక్క తూర్పు వున్నప్పుడు తూర్పు ఈశాన్య-ఉత్తర-వాయువ్య దిక్కులకు; పశ్చిమ దశలో వున్నప్పుడు పడమర-నైరుతి-దక్షిణ-ఆగ్నేయ దిక్కులకు ప్రయాణమై పోకూడదు. (గమ్యస్థానమున్న దిశయే ప్రధానం). ముఖ్యంగా చుక్కెదురు దోషం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, శిశువులకు, సంవత్సరం లోపల తల్లి శిశువులకు, యాత్రికులకు (తీర్థయాత్ర చేసేవారు) వర్తిస్తుంది. దైనందిన జీవితంలో చేయవలసిన ప్రయాణాలకు ఈ దోషం వర్తించదు. ఒకే గ్రామంలో చుక్కెదురు దోషం ఉండదు. వివాహం నిమిత్తం వెళ్లేవారికి, యోగులకు, జ్ఞానులకు, రోగార్తులకు, ఆకలితో అన్నార్తులై వెళ్లేవారికి, యాచకులకు, దేశంలో ఉపద్రవాలు సంభవించినప్పుడు, రాజ భయపీడితులకు, శత్రు పరాజితులై ప్రాణభీతితో వెళ్లేవారికి, ఈ అభిముఖ శుక్ర దోషం ఉండదు.

భరద్వాజ, అత్రి, అంగీరస కాశ్యప, భృగు, వశిష్ట, గర్గ, గౌతములను ఋషి గోత్రములు గలవారి చుక్కెదురు దోషం లేదు. వివాహం అయిన తరువాత 16 రోజుల లోపల భర్తతో సహా భర్త గృహాన్ని ప్రవేశించటానికి ప్రయాణమయ్యే నూతన వధువుకు, పితృ గృహంలోనే రజస్వల అయిన కన్యకు ఈ చుక్కెదురు దోషం లేదని కొన్ని గ్రంథాల వల్ల తెలుస్తోంది.

---

**శిశువును ఉయ్యాలలో వేయుటకు:** శిశువును జననాదిగా 11వ రోజునగానీ, 21వ రోజునగానీ 29వ రోజునగానీ, 1,3,5 నెలలలో వర్జ్యం, దుర్ముహూర్తం లేకుండా ముహూర్త నిర్ణయం చేసి, శిశువు తల్లిగానీ, పెద్ద ముత్తైదువగానీ శిశువు శిరస్సు తూర్పు దిక్కుగా ఉండునట్లుగా చూసి బిడ్డను ఉయ్యాలలో పరుండబెట్టవలెను. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్రవారములు, అశ్విని, రోహిణి, మృగ, పున, పుష్య, హస్త, చిత్త, అనూ, ఉత్తరాత్రయం, రేవతి నక్షత్రములు; వృష, మిథున, కర్కా, కన్య, తుల, ధను, మీన లగ్నాలు శుభం. అష్టమశుద్ధి తప్పనిసరిగా చూడవలెను.

**బిడ్డను బిల్లు కదుపుటకు:** విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, ద్వాదశి, త్రయోదశి, పౌర్ణమి తిథులు; అశ్వి, రోహి; పున, పుష్య, మృగ, ఉత్తరాత్రయం, హస్త, చిత్త, అనూ, శ్రవ, ధనిష్ట, శత, రేవతి నక్షత్రములు; మేష, వృషభం, కర్కాటకం, తుల, ధనుస్సు, మీన లగ్నాలు: సోమ, బుధ, గురు, శుక్రవారములు మంచివి. శిశువు పుట్టిన 3వ మాసంలో ఇంటి నుండి బయలుదేరి మొదట దేవాలయమునకు తీసుకొని వెళ్లి, ఆ పైన మేనమామ ఇంటికి తీసుకొని వెళ్లవలెను.

**శిశువుతో అత్తవారింటికి వెళ్లుటకు:** పైన తెలిపిన వారములు, తిథులు, నక్షత్రములయందు, శిశువుకు, తల్లికి తారాబలం, ఆనందాదియోగం చూసుకొని, 3,5,7,9,11 బేసి నెలలయందు వెళ్లవలెను. వార శూల లేకుండా చూసుకోవాలి. బేసి నెలలలో శూన్య మాసం, మూఢమి వచ్చినా వెళ్లవచ్చు.

**నామకరణము:** నామకరణం అంటే బిడ్డకు పేరు పెట్టటం. ఈ కార్యమును పురిటి శుద్ధి అనంతరం బాలసారె రోజున 11-21-29 రోజులలో లేదా 1,3వ నెలలో చేయవలెను. బాలసారె రోజున నామకరణము, గ్రహశాంతులు మొదలైనవి జరిపించటం శుభం. విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, త్రయోదశి తిథులయందు; అశ్విని, రోహిణి, పున, పుష్య, ఉత్తరాత్రయం, హస్త, స్వాతి, అనూ, శ్ర, ధని, శతభిషం నక్షత్రములు, వృషభం, మిథునం, కర్కాటకం, కన్య, తుల, ధనస్సు, మీన లగ్నాలు, అష్టమశుద్ధి, వక్షచ్ఛిద్రము కాని దినములు చూడవలెను.